నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి

వసంతాల అక్షరోద్యమం

20 YEARS ANNIVERSARY

TELUGU DAILY



20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్



మంగళవారం 20-08-2024 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 119 రూ॥ 6.00






# తెలంగాణకొచ్చిన ఏపి రాజకీయాలు!

## ఎన్నికల ముందునుంచే మొదలైన బూతుల వర్షం

## రాజకీయ దాడులకు తెలంగాణలో ఏనాడు చోటులేదు



చీఫ్ ఎడిటర్ కట్టా రాఘవేంద్రరావు 9063524196, 9908658888


నేటిధాత్రి ఎక్స్‌క్లూసివ్ exclusive

- ఇప్పటి రాజకీయమంటేనే తిట్ల పురాణం.
- ఏపిలో ఎప్పటి నుంచో వున్న దూషణల పర్వం.
- తెలంగాణలో మొదలు పెట్టిన హస్తం.
- స్థాయి మరిచి సోయి లేని మాటలు.
- పదే పదే అబద్దాల ప్రచారాలు.
- నిజాలు మాట్లాడడం ఎప్పుడో మర్చిపోయారు.
- తిట్లు లేకుండా మాట్లాడడం మానుకున్నారు.
- మితిమీరి పోతున్న కాంగ్రెస్ నాయకుల తిట్ల దండకాలు.
- ఒకరిని మించి ఒకరు పోటీ పడి పూనకాలు.
- ఇలాగే కొనసాగితే తెలంగాణ సమాజం సహించదు.
- ఇప్పటికైనా మానుకుంటేనే మంచిది.
- ప్రజల ఛీత్కారం కొరి కోరి తెచ్చుకోవడమంటే ఇదే మరి.
- ఇంతగా మితిమీరి వ్యాఖ్యలు అనర్థదాయకం.
- శాశ్వతం కాని అధికారం కోసం బూతుల ఆరాటం.
- అతి చేసే వారికి ప్రజా క్షేత్రంలో తప్పదు అవమానం.
- పాలకులు అభివృద్ధితో సమాధానం చెప్పాలి.
- ప్రతిపక్షాలకు చోటు లేకుండా చేయాలి.
- ప్రతిపక్షం మీద ప్రగతితో పై చేయి సాధించాలి.
- మాటల దాడితో జరిగేది శూన్యం.
- ప్రజలు కోరుకునేది మేలైన పాలనకు నిర్వచనం.

హైదరాబాద్,నేటిధాత్రి:

తెలంగాణలో ప్రశాంతవైన రాజకీయ వాతావరణంలో అలజడులు రేగడాన్ని మేదావి వర్గం ప్రశ్నించాలి. తెలంగాణ రైతాంగ ఉద్యమ కాలం నుంచైనా, ఎంతో చైతన్యవంతమైన సమాజం తెలంగాణ. తెలంగాణ రాజకీయాల్లో ఆవేశాలకు తావులేదు. ఆలోచన పూర్వకమైన విధానమే ఆనాటి నుంచి వుంది. అదే ప్రజల జీవన విధానంలో వుంది. నాయకుల తత్వంలోనూ వుంది. కాని కొద్ది కాలంగా తెలంగాణలో తిట్లపురాణాలు, బూతుల దండకాలు మొదలయ్యాయి. అవి మరీ మితిమీరిపోతున్నాయి. ఇలాంటి కలుషిత వాతావరణం ఆది నుంచి ఏపిలో వున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో వున్నప్పుడు కూడా అలాంటి ఆధిపత్య రాజకీయాలు ఏపికి మాత్రమే పరిమితయ్యాయి. ఏనాడు తెలంగాణ సమాజం మీద, రాజకీయాలలో దాని ప్రభావం కనిపించలేదు. నాయకులు కూడా చూపించలేదు. ఎలాంటి సమస్యనైనా రాజకీయంగా పరిష్కరించుకునేవారు. ఏనాడు హద్దులు దాటలేదు. కాని ఇటీవల చోటు చేసుకుంటున్న పరిణామాలు తెలంగాణ రాజకీయాలకు ఏమాత్రం మంచిది కాదు. ఇది తెలంగాణలోని అన్ని రాజకీయ పార్టీలు ఆలోచించుకోవాలి. ఆవేశాలు ఎప్పటికైనా అనర్థమే. ప్రజలు పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీకి అదికారమిచ్చారు. ఒక్క ఛాన్స్ అంటూ ప్రజలను వేడుకున్నారు. బిఆర్ఎస్ పార్టీకంటే మెరుగైన పాలన అందిస్తామన్నారు. ఆ బాటలో నడిస్తేనే ఎంతో మేలు. రాజకీయలలో కలుపుకుంటూ పోవాలి. కాని కెలుక్కుంటూ పోతే దాని ప్రభావం రాష్ట్ర ప్రజలు మీద పడుతుంది. నాయకులు బాగానే వుంటారు. వారి వెంట తిరిగే కార్యకర్తల జీవితాలు ఆగమౌతాయి. అందుకు ప్రత్యక్ష సాక్ష్యాలు పొరుగు తెలుగురాష్ట్రంలో చూస్తున్నాం. అలాంటి పరిస్దితులు తెలంగాణలో ఎవరూ కోరుకోవద్దు. పద్నాలుగేళ్ల సుదీర్ఘ తెలంగాణ పోరాటం కూడా అన్ని రాజకీయ పార్టీలు కలిసి సాగించినవే. ఆ విషయాన్ని మర్చిపోవద్దు. మేం చేస్తేనే తెలంగాణ వచ్చింది వచ్చిందని ఇంత కాలం ఎంత ప్రచారం చేసుకుంటూ వచ్చినా ఫలితం లేకుండాపోయింది. తెలంగాణ తెచ్చినపార్టీ ఉద్యమ కాలంలో ఇచ్చిన ప్రధాన హామీలలో నియామకాలను గాలికి వదిలేసింది.

## పోలీసు ఉద్యోగాల మీద పెట్టిన శ్రద్ద ఇతర ఉద్యోగాల కల్పనలో పెట్టలేకపోయింది.



అప్పటికీ తెలంగాణ సమాజం హెచ్చరిస్తూనే వుంది. యువతరం ఉద్యమించింది. నిరుద్యోగులు రోడ్డెక్కారు. ఉద్యోగాలివ్వమని పోరాటాలు చేశారు. అయినా బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదు. వ్యవసాయం మీద పెట్టిన ప్రత్యేక దృష్టి కొన్ని సత్పలితాలిచ్చినా కాళేశ్వరం గుదిబండగా మారుతుందని హెచ్చరించిన వినిపించుకోలేదు. ఎన్నికల ముందు సరిగ్గా అన్నారం బ్యారేజ్‌లో కుంగిన పిల్లర్లు బిఆర్ఎస్‌కు ఓటమి తెచ్చిపెట్టాయి. సుందిళ్లలో ఏర్పడిన బుంగలు నిండా ముంచాయి. ఏ రైతుల కోసం కేసిఆర్ తపన పడ్డాడో అదే రైతులు వ్యతిరేకమయ్యారు. బిఆర్ఎస్‌ను బోల్తా కొట్టించారు. అయితే 2014 ఎన్నికల ముందు ప్రధానంగా ఇచ్చిన కొన్ని హామీలలో రెండు పడకల గదుల ఇండ్ల ప్రభావం గత ఎన్నికల్లో తీవ్రంగా పడింది. కారుకు ఓటమిని కట్టబెట్టింది. ఇలా తప్పుల మీద తప్పులు చేసుకుంటూపోవడం వల్ల ప్రజలు మార్పు కోరుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రజలు బలంగా నమ్మారు. ఇక్కడే అసలైన రాజకీయం మొదలు పెట్టింది. ఎన్నికల ముందు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రజలు వినసొంపుగా మారాయి. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే తరుణంలో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు ప్రజలు బాగా ఆకట్టుకున్నాయి. కాని అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నుంచి, మంత్రులు, ఎమ్మెల్యేలు మాట్లాతున్న బాష మీద ప్రజలు కూడా తీవ్ర అభ్యంతరపెడుతున్నారు. ప్రధానంగా కేసిఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలను ప్రజలు ఆహ్వానించలేకపోతున్నారు. పార్టీ సభల్లో కాంగ్రెస్ కార్యకర్తలు చప్పట్లు కొడుతున్నారని రెచ్చిపోయి మాట్లాడడం సబబు కాదు. ముఖ్యమంత్రి మాట్లాడుతున్న మాటలను చూసి, మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా అదే బాటలో నడుస్తున్నారు. ఇది నగుబాటకు మార్గంగా మారుతున్నాయి.



## మొత్తంగా చూసుకుంటే ఏపి రాజకీయాలు ఇక్కడ కనిపిస్తున్నాయి.

ఇటీవల అసెంబ్లీలో దానం నాగేందర్ మాట్లాడిన మాటలు, 2015లో ఏపి అసెంబ్లీలో బోండా ఉమ, మాజీ మంత్రి కొడాలి నానిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు ధ్వనిస్తున్నాయి. దానం నాగేందర్ వ్యాఖ్యలు అంత దారుణంగా లేకపోయినా, ఒకసారి అలవాటైతే పదే పదే అలాంటి వ్యాఖ్యలే చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఇక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్లమెంటు ఎన్నికలు ముందు చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. పండబెట్టి తొక్కుతా..కొడుకులను..అంటూ రెచ్చిపోయారు. కత్తెరతో చింపి పేగులు మెడలేసుకుంటా అంటే చేసిన వ్యాఖ్యలను సహజంగా కాంగ్రెస్‌నేతలే కూడా సమర్ధించలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు కొన్ని సామాన్యుడు మాట్లాడితే దేశ ద్రోహం కేసులు పెట్టేంతగా వున్నాయి. కాంగ్రెస్ కార్యకర్తలు మానవబాంబులౌతారంటూ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ఆధిపత్య దోరణిని చూపించినా, కార్యకర్తలు ఆ మాటలు నిజంగా తీసుకంటే పరిస్దితి ఎలా వుంటుంది? కేసిఆర్ లాంటి వారిని లాగు లేకుండా చేస్తాను..లాగుల్లో తొండలు తొడుగుతాను? అంటూ సిఎం అలవాటుగా చేసుకున్న వ్యాఖ్యలపై తెలంగాణ మేధావి సమాజం స్పందించాల్సిన అవసరం వుంది. అలాంటి మాటలు రాజకీయంలో భాగమనుకంటే పొరపాటు. ఇక ఇటీవల సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు విషయంలో హుస్సేన్ సాగర్‌లో దూకి చావమంటూ సిఎం వ్యాఖ్యానించడం సమర్ధనీయం కాదు. నిజానికి ప్రతిపక్షం పాలకపక్షాన్ని రెచ్చగొట్టడడం చూస్తుంటాం. కాని ప్రభుత్వమే, ప్రతిపక్షాన్ని రెచ్చగొట్టే రాజకీయాలు కూడా ఏపి నుంచే మొదలయ్యాయి.

## ఏపిలో 2014 ఎన్నికల్లో గెలిచిన చంద్రబాబు అక్కడి ప్రతిపక్ష నాయకుడు జగన్‌ను అడుగడుగునా అవహేళన చేశారు.

అప్పటికే ఆయన బలమైన ప్రతిపక్ష నాయకుడగా వున్నారు. అయినా ఆయనను అడుగడుగునా అసెంబ్లీ లో అడ్డుకుంటూ సామరస్య పూర్వకమైన వాతావరణంలో ప్రజా సమస్యలు చర్చ జరగాల్సిన సమయంలో తిట్ల పురాణాలు జరిగాయి. దాంతో జగన్ అసెంబ్లీకి వెళ్లలేదు. పాదయాత్ర చేశాడు. 2019లో గెలిచాడు. ఆ తర్వాత అధికారం లోకి వచ్చిన జగన్, అదే తీరును అనుసరించాడు. అందకంటే ఎక్కువ రెచ్చిపోయాడు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేను పురుగుల కన్నా హీనంగా చూసి మాట్లాడుతూ వచ్చారు. ఏకంగా కక్ష్యపూరిత రాజకీయాలు చేశాడు. కొడాలి నాని, పేర్ని నాని, రోజా , అంబటి రాంబాబు, జోగి రమేష్, వల్లభనేని వంశి లాంటి వారు చంద్రబాబు క్యారెక్టర్ మీద విపరీత వ్యాఖ్యలు చేస్తూ వచ్చారు. దాంతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత తెచ్చుకున్నారు. ఇప్పుడు కనీసం ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేసుకున్నారు. అదే పరిస్దితి రానున్న రోజుల్లో తెలంగాణలో కాంగ్రెస్ తెచ్చుకునే పరిస్థితి తేచ్చుకోవద్దు. తెలంగాణ రాజకీయాలు ఎట్టి పరిస్దితుల్లోనూ అదుపు తప్పకుండా వుండాలన్న ఉద్ధేశ్యంతో బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఎంతో సంయమనం పాటిస్తున్నారు. అది అర్ధం చేసుకోలేక కేసిఆర్ చేతగాని తనంలో అచేతనమై పోయినట్లు భావిస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ప్రతిపక్షం మీద విరుచుపడడంలో పెడర్ధాలు వచ్చేలా మాట్లాడొద్దు. హద్దూ బద్దూ లేని వ్యాఖ్యలు చేయెద్దు. వాడూ, వీడూ అంటూ సంబోధిస్తూ వీపరీత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదు. ఆ మధ్య నాయకులు మాట్లాడే బూతు పదాలను మీడియా చూపించొద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనడం వల్ల ఆయన ఛరిష్మా మరింత దిగజారిందనే చెప్పాలి. ఒక్కసారి ప్రజలు వ్యతిరేకత పెంచుకు న్నారంటే తర్వాత ఎవరు చెప్పినా వినిపించుకోరు. ప్రతిపక్షానికి అభివృద్దితో సమాధానం చెప్పండి. ప్రగతిని చూపించి దుమ్ము దులపండి. పల్లెల్లో వెలుగులు నింపండి. తెలంగాణ ప్రజల మన్ననలు పొందేందుకు ప్రయత్నించండి. అంతే కాని ప్రతిపక్ష బిఆర్ఎస్ మీద నిందలేస్తూ, కాలయాపన చేయడం వల్ల ఒరిగేదీ లేదు. కాంగ్రెస్ భవిష్యత్తుకు దారి చూపదు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

# నేటిధాత్రి ®
TELUGU DAILY

20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం

మంగళవారం 20-08-2024 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 119 రూ॥ 6.00


## రాజ్యసభ అభ్యర్థిగా సింఘ్వీ నామినేషన్

### కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ మంత్రులు




**హైదరాబాద్,నేటిధాత్రి:**
కాంగ్రెస్ తరపున రాజ్యసభ అభ్యర్థిగా అభిషేక్ మను సింఘ్వీ నామినేషన్ దాఖలు చేశారు. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ పాల్గొన్నారు. రాజ్యసభలో తొమ్మిది రాష్ట్రాలకు చెందిన 12 స్థానాలకు సెప్టెంబరు 3న ఉప

10 లో

## రాష్ట్ర వ్యాప్తంగా రాఖీ పండుగ సంబురాలు



సీఎం రేవంత్‌కు రాఖీ కట్టిన సీతక్క తదితరులు




అక్క తమ్ముళ్ల అనుబంధం చాటన ధాత్రి గ్రూప్స్ డైరెక్టర్స్ ఫణిధాత్రి, శివసుబ్రమణ్యం



చెల్లెలు కవితతో అనుబంధాన్ని గుర్తు చేసుకున్న కేటీఆర్



కేటీఆర్‌కు రాఖీ కట్టిన బిఆర్ఎస్ మహిళా నేతలు



మహిళలకు అండగా ఉంటానన్న ఎమ్మెల్యే హరీష్ రావు

**హైదరాబాద్,నేటిధాత్రి:**
రాష్ట్ర వ్యాప్తంగా రాఖీ పండుగ సంబురాలు ఘనంగా కొనసాగాయి. జూబ్లీహిల్స్‌లో నివాసంలో ముఖ్యమంత్రి

10 లో

# 'నేనున్నా'

- తల్లి ఆత్మహత్యతో అనాథగా బాలిక
- ఆసరాగా ఉంటామని ప్రకటించిన సీఎం రేవంత్
- లక్ష రూపాయల తక్షణ సాయం అందించిన మంత్రి కోమటిరెడ్డి



**హైదరాబాద్,నేటిధాత్రి:**
ఆ చిన్నారి కష్టం పగవాడికి కూడా రాకూడదు. అప్పటి వరకు తల్లిచాటు బిడ్డగా ఎదిగిన ఆ చిన్నారికి ఒక్కసారిగా లోకం చీకటిగా మారిపోయింది. ఉన్న ఒక్క బంధం కూడా తెగిపోవడంతో ఒంటరిగా మిగిలిపోయింది. కన్న తల్లి చనిపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న 11 ఏళ్ల బాలికకు స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'నేనున్నానంటూ' బాసటగా నిలిచారు. బాలికకు అన్ని విధాలుగా అండగా నిలవాలని కలెక్టర్‌కు సీఎం ఆదేశాలు జారీ చేశారు. తల్లి ఆత్మహత్యతో ఒంటరిగా మిగిలిపోయిన బాలిక దుర్గకు అన్ని విధాలా అండగా నిలుస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. నిర్మల్ జిల్లా తానూర్ మండలం బేల్‌తరోడా గ్రామానికి చెందిన ఒంటరి మహిళ మేర గంగామణి (36) శనివారం రాత్రి ఆత్మహత్య చేసుకుంది. దీంతో ఆమె ఏకైక కుమార్తె దుర్గ (11) అనాథగా మిగిలింది. తల్లి అంత్యక్రియలకు డబ్బులేకపోవడంతో దుర్గ భిక్షాటన చేసింది. విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి రావడంతో ఆయన వెంటనే స్పందించారు. బాలికకు విద్యా,వైద్య, ఇతర అవసరాలకు అండగా నిలవాలని జిల్లా కలెక్టర్ అభినవ్‌ను ముఖ్యమంత్రి ఆదేశించారు. సీఎం రేవంత్ ఆదేశాల మేరకు బాలికకు ఉచిత విద్య అందించేందుకు గురుకుల పాఠశాలలో చేర్చుతామని కలెక్టర్ వెల్లడించారు. వైద్యం, ఇతర సమస్యలేమైనా ఉంటే వాటిని వెంటనే పరిష్కరిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.మరోవైపు విషయం తెలుసుకున్న మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మానవత్వం చాటుకున్నారు. తానున్నానంటూ భరోసా కల్పించారు. ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా లక్ష రూపాయలను తహసీల్దార్ లింగమూర్తి, ఎంపిడివో అబ్దుల్ సమాద్ ద్వారా బాలికకు అందించారు. ఆర్థిక చేయూతను అందించి చిన్నారికి విద్యపరంగా ఉచితంగా అన్ని సౌకర్యాలు కల్పించి పెళ్ళి అయ్యేవరకు బాధ్యత వహిస్తానని హామీ ఇచ్చారు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ఖర్చులకు ప్రతి నెల డబ్బు పంపుతానని చెప్పారు. ఉండడానికి ఇల్లు కూడా సమకూరుస్తామని వెల్లడించారు. ఈ మేరకు పాపతో మంత్రి కోమటి రెడ్డి విడియో కాల్ చేసి మాట్లాడి ధైర్యం చెప్పారు. అధర్య పడవద్దు,తాను ఉన్నానని భరోసా కల్పించారు. త్వరలో పాపను కలుస్తానని చెప్పారు



## రుణమాఫీ కాలేదంటే.. అరెస్ట్ చేస్తారా

- కడుపు మండి ఆందోళన చేస్తే అరెస్ట్‌లా
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

**హైదరాబాద్,నేటిధాత్రి:**
రుణమాఫీ కాలేదన్న రైతులను అరెస్టులు చేస్తారా అని ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజాపాలన

10 లో

## రుణమాఫీపై చర్చకు వస్తారా..రండి

### హరీష్ రావుకు కోదండరెడ్డి సవాల్

10 లో

**హైదరాబాద్,నేటిధాత్రి:**
రైతు రుణమాఫీ గురించి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఎక్కడికి వస్తారో రండి.. చర్చ పెడదామని జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు

## ఫొటోగ్రాఫర్ల సమస్యలను పరిష్కరిస్తాం

- ఫొటోలను చూసి, ఆ వార్తలోని అంశాన్ని అర్థం చేసుకుంటా
- రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్ ,నేటిధాత్రి:**
అంకిత భావంతో సృజనాత్మకంగా తీసిన ఒక ఫొటో కొన్ని పేజీల వార్తా సారాంశాన్ని అర్థవం తంగా తెలియజేసి, పాఠకులను ఆలోచింప చేస్తుందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భం గా సోమవారం రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఫొటోగ్రఫీ ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి రోజు దినపత్రికలు చదవటం అలవాటని, అన్ని వార్తలు చదవక పోయినా అన్ని పేజీలలోని ఫొటోలను చూసి, ఆ వార్తలోని అంశాన్ని అర్థం చేసుకుంటానని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అభయహస్తం హామీలపై నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీలకు వచ్చిన ఫొటో ఎంట్రీలను ఇక్కడ ప్రదర్శించారు. ఉత్తమ ఫొటో గ్రాఫర్లను సన్మానించి అభినందించారు. ఫొటోగ్రాఫర్ల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగి చేసే ప్రతి పని సామాన్యుడికి ఉపయోగపడేలా ఉండాలి

### ప్రజల జీవితాల్లో మార్పు అంటే వారి జీవనస్థితిగతులు మారడం, కొనుగోలు శక్తి పెరగడం, : భట్టి విక్రమార్క



**హైదరాబాద్ ,నేటిధాత్రి:**
ప్రభుత్వ ఉద్యోగులందరూ కలిసి రాష్ట్ర ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం సచివాలయంలో ఎస్పీడీసీఎల్‌లో పదోన్నతులు పొందిన అధికారులు, ఉద్యోగులు.. ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్కను అభినందించారు. ఈ సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి భట్టి విక్రమార్క ప్రసంగించారు. ప్రజల జీవితాల్లో మార్పు అంటే వారి జీవనస్థితిగతులు మారడం, కొనుగోలు శక్తి పెరగడం, రాష్ట్ర సంపదలో అంతా భాగస్వాములు కావడం ఆ మార్పు వచ్చినప్పుడే పోరాడి తెచ్చుకున్న ప్రత్యేక రాష్ట్రానికి ఫలితం ఉంటుందన్నారు. ఉద్యోగులందరూ కూడా ఈ రాష్ట్రం నాది, ఈ ప్రభుత్వం నాది, ఈ రాష్ట్ర ప్రజలు నా వాళ్ళు, వాళ్ల సేవ కోసమే నేను నియమించబడ్డానని మీరంతా భావించాలని ఉద్యోగులు, అధికారు లకు సూచించారు. ప్రభుత్వ పరంగా ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఉద్యోగులు, అధికారులు బాగా పనిచేసే వాతావరణ కల్పించడం కోసం పదోన్నతులు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలు, ఆలోచనలను అమలు చేసే క్రమంలో కింది స్థాయి వరకు ఉద్యోగులు, అధికారులు నిబద్ధతతో పనిచేయాలని తెలిపారు. మీ కష్టసుఖాల్లో ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుంది. మీరు ప్రజల కష్టసుఖాల్లో భాగం కావాలని సూచించారు. అధికారులు, ఉద్యోగులు పెట్టే ప్రతి సంతకం, తీసుకునే ప్రతి నిర్ణయం, చేసే ప్రతి పని సామాన్యుడికి ఉపయోగపడేలా ఉండాలని తెలిపారు. మీ పనిలో మానవీయకోణం ఉండాలని విక్రమార్క అన్నారు.

## మహిళలపై అఘాయిత్యాలు ఇప్పుడు గుర్తుకు వచ్చాయా?

- ఘటనపై మహిళా కమిషన్ వెంటనే స్పందించదా
- మంత్రి సీతక్కకు కేటీఆర్ కౌంటర్



**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణలో కాంగ్రెస్.. బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తూనే ఉంది. మొన్నటి వరకూ రుణమాఫీ, ఇప్పుడేమో మహిళల అఘాయిత్యాలపై ఇలా రోజుకో వ్యవహారంపై నేతలు మాటల తూటాలు పేల్చుకుంటూనే ఉన్నారు. తాజాగా.. మంత్రి సీతక్కకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. సీతక్కకు ఎనిమిది నెలల తర్వాత అయినా మహిళలపై అఘాయిత్యాలు గుర్తుకు రావడం మంచిదని సెటైరికల్‌గా మాట్లాడారు. మహిళలపై అఘాయిత్యాలు జరిగితే ప్రభుత్వం, మహిళా కమిషన్ వెంటనే స్పందించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు దున్నపోతు మీద వాన పడినట్లుగా ఉందని తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

' చెంచు మహిళపై అఘాయిత్యం జరిగితే మా నాయకులు వెళ్లే వరకూ పట్టించుకున్న వారు లేరు. షాద్ నగర్‌లో ఒక దళిత మహిళపై అఘాయిత్యం జరిగితే మా నాయకులు వెళ్ళే వరకు పట్టించుకోలేదు. మేము గొడవ చేస్తే పోలీసు అధికారిని సస్పెండ్ చేశారు. మహిళలు, పిల్లలు, ప్రజలు శాంతియుతంగా బ్రతికే విధంగా మహిళా కమిషన్, ప్రభుత్వం చూసుకోవాలి. హైదరాబాద్ నగరంలో మర్డర్లు జరుగుతుంటే ఆపే తెలివి లేదు. అఘాయిత్యాలు పెరుగుతుంటే పట్టించుకునే నాథుడు

10 లో

## ఆస్పత్రిలోనే రాఖీ కట్టి కన్నుమూసిన యువతి



**మహబూబాబాద్,నేటిధాత్రి:**
పండుగపూట మహబూబాబాద్ జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. హాస్పిటల్‌లో కొన ఊపిరితో ఉన్న ఓ యువతి తన సోదరులకు దవాఖానలోనే రాఖీ కట్టి కన్నుమూసింది వివరాల్లోకి వెళ్తే.. నర్సింహులపేట మండలం కోదాడలో డిప్లొమా చదువుతున్న ఓ యువతి(17) ప్రేమ పేరుతో ఓ ఆకతాయి వేధిస్తుండటంతో మనస్తాపం చెంది గడ్డిమందు తాగి ఆత్మ హత్యాయత్నం చేసింది. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం హాస్పిటల్‌లో చేర్పించారు. కొన ఊపిరితో ఉన్న తాను రక్షాబంధన్ వరకు ఉంటానో లేదోనని భావించి శనివారం రాత్రి తమ్ముడు, అన్నలకు రాఖీ కట్టి గంటల వ్యవధిలో తుదిశ్వాస విడిచింది. కండ్ల ముందే తమ కూతరు ప్రాణాలు కోల్పోవడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. కాగా, ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## మానవతా దృక్పథాన్ని చాటుకున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సతీమణి

**హైదరాబాద్,నేటిధాత్రి:**
దేశ వ్యాప్తంగా రాఖీ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. సోదరీమణులంతా తమ సోదరులకు రాఖీ కడుతూ వేడుకను ఆనందగా జరుపుకుంటున్నారు. ప్రధాని మోదీ సహా రాజకీయ నేతలు రాఖీ పౌర్ణమి వేడుకల్లో పాలుపంచుకున్నారు. విద్యార్థుల సమక్షంలో ప్రధాని రాఖీ వేడుకలు జరుపుకున్నారు. ఇదిలా ఉండగా... రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి సతీమణి కావ్య రెడ్డి తిరుమలగిరిలోని మిలిటరీ హాస్పిటల్‌లో రక్షాబంధన్ వేడుకలు జరుపుకున్నారు.



దేశ రక్షణ కోసం పాటుపడే సైనికులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల నడుమ రక్షాబంధన్ వేడుకలు

10 లో

## రుణమాఫీపై చిత్తశుద్ధి ఉంటే శ్వేత పత్రం విడుదల చేయాలి



### సోనియా గాంధీనే మోసం చేసిన ఘనులు కాంగ్రెస్ నాయకులు : బండి సంజయ్

**కరీంనగర్ విద్యానగర్ ,నేటిధాత్రి:**
రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే శ్వేత పత్రం విడుదల చేయాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. కరీంనగర్‌లోని తన నివాసం వద్ద ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ చేస్తున్న ప్రచారానికి, వాస్తవానికి పొంతన లేదని, సోనియాగాంధీ పుట్టిన రోజు రైతులందరికీ రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి కొందరికే మాఫీ చేశారని ఆరోపించారు.
రూ. 40వేల కోట్లు మాఫీ చేస్తామని చెప్పి రూ. 17 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసి సోనియా గాంధీనే మోసం చేసిన ఘనులు కాంగ్రెస్ నాయకులని విమర్శించారు. రైతు భరోసా, విద్యా భరోసా, మహాలక్ష్మి వంటి ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారన్నారు. కాంగ్రెస్ ప్రజల గురించి పట్టించుకో వడం మానేసిందని, పాలనను గాలికి వదిలేసిందన్నారు. అడిగితే తప్ప స్పందించడం లేదని, కరీంనగర్ జిల్లాలో సాగు, తాగు నీటికి ఇబ్బంది లేకుండా వెంటనే రివ్యూ పెట్టి సమస్యను పరిష్కరించాలన్నారు.

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
20-08-2024 మంగళవారం

## ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే జీఎస్ఆర్



**భూపాలపల్లి, నేటిధాత్రి :**
ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఫోటోగ్రాఫర్లతో కలిసి కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అనంతరం వారికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ ఫోటోగ్రాఫర్స్ ఆంధ్రజ్యోతి పాలకుర్తి మధు గౌడ్ మన తెలంగాణ ఫోటోగ్రాఫర్ శ్రీనివాస్ వార్త ఫోటోగ్రాఫర్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

## చేతికి అందే ఎత్తులో వైర్లు.. భయాందోళనలో ప్రజలు..




**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
విద్యుత్ శాఖ అధికారు లు నిర్లక్షంతో విద్యుత్ తీగలు నేలకు తాకుతూ చెట్ల కొమ్మల గుండా వెళ్తున్నా పట్టించుకోవడం లేదని గ్రామ ప్రజలు వా పోతున్నారు. మండల కేంద్రం నుండి కామారం గ్రామానికి వెళ్లే రోడ్డుకు అంచున ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ తీగలు కిందికి వేలాడుతున్నా కరెంటు తీగలు చెట్ల మధ్య నుంచి వెళ్తున్న విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష ధోరణితో ఉన్నారని నవాబుపేట గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
కురుస్తున్న వర్షాల కారణంగా విద్యుత్ షాక్‌కు గురై ఎన్నో మూగజీవాలు చనిపోతున్న విద్యుత్ శాఖ అధికారులు ప్రజలను అప్రమత్తం చేయడం లేదు. గ్రామంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి అప్పుడు అప్పుడు మెరుపులు వస్తున్నాయి. దీంతో ప్రజలకు పశువుల ప్రాణాలకు ముప్పు పొంచి ఉంది చేతి కందేలా కరెంటు తీగలు ఉన్నా విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని, ప్ర మాదం సంభవించిన తర్వాత దిద్దుబాటు చర్యలకు లేదా ఎక్స్ గ్రేషియా ప్రకటించడం కన్నా నివారణ చర్యలు చేపట్టడం మంచిదని అంటున్నారు.
వర్షాకాలంలో రోడ్డు పక్కన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కింద భాగంలో ఉండటంతో ఎప్పుడు ఏమి జరుగుతుందో అని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. వెంటనే విద్యుత్‌శాఖ అధికారులు ట్రాన్సారం చుట్టూ కంచె ఏ ర్పాటు చేసి దాని ఎత్తు పెంచాలని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు బిల్లులు వసూలుపై ఉన్న శ్రద్ద సమస్యలు పరి పరిష్కరించడంలో లేదని గ్రామ ప్రజలు మండి పడుతున్నారు. వెంటనే విద్యుత్ సమస్యలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజ్ బాక్స్ వైర్లు చేతికి అందేవిధంగా ఉండడంతో ఏక్షణంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ వలయం ఏర్పాటు చేయాలని అధికారులకు పలుమార్లు విన్నవించినప్పటికీ పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. వర్షాకాల సమయంలో షార్ట్ సర్క్యూట్ ప్రమాదాలు సంభవిస్తాయని ప్రజలు, రైతులు ఆందోళన చెందుతు న్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ వలయం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

### విద్యుత్ శాఖ ఏఈ వివరణ..

ఈ విషయమై నవాబుపేట విద్యుత్ శాఖ ఏఈ సంతోష్ ను వివరణ కోరగా ప్రమాదభరితంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను అనుకుని ఉన్న కంపచెట్లను తొలగించాలని నవాబుపేట లైన్మెన్ కు నోటీసులు జారీ చేశామన్నారు. వాటిని తొలగించి త్వరలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ వలయం ఏర్పాటు చేస్తామన్నారు.

## స్కూల్ పరిసర ప్రాంతంలో పిచ్చి మొక్కలు

- పరిసర ప్రాంతాలను శుభ్రపరచాలని ఇంచార్జ్ ఎంపీడీఓ ఫోన్ చేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు...
- పొంతన లేని సమాధానమిచ్చిన ఎంపీడీవో...
- ముత్యం ప్రవీణ్ కుమార్...







ముత్యం ప్రవీణ్


**కొల్చారం, (మెదక్) నేటిధాత్రి :**
అసలే వానకాలం... పిచ్చి మొక్కలు మొలిస్తే జబ్బుల ప్రమాదం... పడకేసిన పారిశుద్ధ్యం జనావాసాల చుట్టూ పేరుకుపోయిన చెత్త, సీసీ రోడ్లు, మురుగు కాలువల వెంబడి మోకాలు మంటి పిచ్చి మొక్కలు స్వైర విహారం చేస్తున్న దోమలు, ఈగలు, మండల అధికారి దృష్టికి తీసుకెళితే నాకు చెప్పొద్దంటూ విస్సుర్లు, కసుర్లు ,పారిశుద్ధ్య వారోత్సవాలు, స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాల ఫలితం ఇదేనా, ఘటన మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారంలో పారిశుద్ధం పడకేసింది. జనావాసాలు, మురుగు కాలువలు సిసి రోడ్ల వెంబడి పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. దీంతో గడ్డి పిచ్చి మొక్కలపై నివాసముంటున్న దోమలు సాయంత్రం కాగానే పిల్లల్లోకి చొరబడి జనాల రక్తం పిలుస్తున్నాయి. ఓవైపు అధికారులు పారిశుద్ధ్య వారోత్సవాలు, స్వచ్ఛదనం పచ్చదనం వంటి కార్యక్రమాలు చేపడుతూ ప్రజలలో అవగాహన కల్పించాలని చెబుతున్నారు. మరోవైపు క్షేత్రస్థాయిలో పర్యటించి పారిశుధ్యం పనులు పరిశీలించాల్సిన అధికారులు పత్రికలలో ఫోటోలకు ఫోజులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించకపోగా ప్రజలే స్వచ్ఛందంగా సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారిపై మండిపడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పల్లెలపై దృష్టి సారించి పరిశుభ్రత పై ఓ లుక్కేయాలని ప్రజలు కోరుతున్నారు.

### ఆదివారం నాకు చెప్పొద్దు : ముత్యం ప్రవీణ్ కుమార్ (కొల్చారం)..

గ్రామంలో మా ఇండ్ల చుట్టూ, మోరీల సిసి రోడ్ల వెంబడి పిచ్చి మొక్కలు పెరిగినయని ఇన్చార్జి ఎంపీడీవో క్రిష్ణవేణికి ముత్యం ప్రవీణ్ కుమార్ ఫోన్ చేసి సమాచారం ఇస్తే "ఈరోజు ఆదివారం నాకెందుకు ఫోన్ చేస్తున్నావు? నాకు నువ్వు చెప్పాల్సిన పని లేదు" అంటూ పొంతన లేని సమాధానం సమాధానం ఇచ్చిన వైనం.

## రాఖీలు కట్టనివ్వని రాక్షసత్వం

**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :**
తంగళ్ళపల్లి మండలం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో రాఖీలు కట్టనివ్వని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ దేశంలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన రాఖీ పండుగను అన్నదమ్ములకు అక్క చెల్లెలు రాఖీ కట్టడం సంప్రదాయంగా వస్తున్న తరుణంలో రాఖీ కట్టేందుకు వచ్చిన బంధువులపై కనికరం లేకుండా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వారిని అనుమతించకపోవడం చాలా బాధాకరమైన విషయం తోబుట్టువులు కిటికీలోంచి తోబుట్టువుకు రాఖీ కట్టడం చాలా బాధాకరమైన విషయం దేశంలో ఏది ఏమైనా నేరాలు చేస్తూశిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు సైతం



రాఖీ కట్టేందుకు అనుమతిస్తున్న ప్రభుత్వాలు ఇటువంటి విషయమై ప్రభుత్వం ఆలోచించాలని తోబుట్టువులు బంధువులు కన్నీటి తో అక్కడ నుండి వెళ్లిపోయారు దయచేసి సంబంధిత అధికారులు ఆలోచన చేయాలని అన్నారు వెంటనే సంబంధిత సాంఘిక సంక్షేమం గురుకుల పాఠశాల లో ఎవరైతే తప్పు చేశారో వారిపై తగిన తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## డిగ్రీ కళాశాలలో రక్షాబంధన్ వేడుకలు

**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :**
తంగళ్ళపల్లి మండలం ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలలో రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ తంగళ్ళపల్లి మండలంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొని విద్యార్థులతో రాఖీ కట్టించుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు చదువుతోపాటు చదువుతోపాటు ఆట పాటలపై ఎంతో శ్రద్ధ వహించి వారి తల్లిదండ్రులు పెట్టుకుని ఆశలను నెరవేర్చాలని ముఖ్యంగా బాలికలు చదువులో పోటీ పడాలని జీవితంలో ఎంతో ఉన్నత స్థాయికి ఎదగాలని అన్ని రంగాల్లో ముందస్తు పోటీలో ఉండాలని పిల్లలకు



ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని సంబంధిత అధికారులకు చేరవేసి సమస్య పరిష్కారం అయ్యే దిశగా చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తూ విద్యార్థులందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు ఇట్టి రక్షాబంధన్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ రూరల్ మొగిలి తంగళ్ళపల్లి ఎస్సై సుధాకర్ పోలీస్ సిబ్బంది విద్యార్థులు గురుకుల పాఠశాల యజమాన్యం టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## అనుబంధాలను గుర్తుచేసే మధుర బంధమే రక్షాబంధనం



**గణపురం, నేటిధాత్రి :**
గణపురం మండల కేంద్రంలో ఘనంగా రాఖి పండుగను జరుపుకున్నారు వెల కట్టలేని బంధాలను, వదులుకోలేని అనుబంధాలను గుర్తు చేసే మధుర బంధమే రక్షా బంధనం సమస్య ఎంత జఠిలమైనా, పగలు పతికారాలు ఉన్న అక్క తమ్ముడు సోదరుడున్నాడు అని తెలిపే ధైర్య బంధమే రక్షా బంధం ఒంటరి తనం వేదిస్తున్నా, కష్టనష్టాలు జీవితాన్ని అతలాకుతలం చేస్తున్నా, సోదరి అనే ఒక తోడును ఇచ్చే ప్రేమ బంధనమే రక్షా బంధనం.

## టెన్త్ విద్యార్థులకు నగదు పారితోషికం

**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలంలోని జడ్పీహెచ్ ఎస్, లక్ష్మీపల్లి పాఠశాలలో పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన సునీత, భవాని లకు గ్రామ మాజీ సర్పంచ్ కృష్ణా రెడ్డి, గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు వెంకట్రాములు నగదు పారితోషికం అందజేసి అభినందించారు. 2023- 24 విద్యా సంవత్సరంలో లక్ష్మీ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి చదివిన విద్యార్థినీ సునీత 8.5 జి పి ఎ సాధించి పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానం , 8.3 జి పి ఎ సాధించిన భవాని ద్వితీయ స్థానం సాధించిన నేపథ్యంలో ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రథమ స్థానం సాధించిన సునీతకు మాజీ సర్పంచ్ కృష్ణా రెడ్డి ఒక వెయ్యి రూపాయల నగదు, ద్వితీయ స్థానం సాధించిన భవానికి రూ 500 రూపాయల నగదు ను అందజేశారు. అదే విధంగా గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు వెంకట్రాము లు ప్రథమ స్థానం సాధించిన సునీతకు రూ 1500 లు, రెండో స్థానం సాధించిన భవానికి ఒక వెయ్యి రూపాయల నగదు పారితోషికం అందజేసి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతిభ పేదరికం అడ్డు కాదని అన్నారు. చదువు కుంటేనే భవిష్యత్ ఉటు%శీ%దని అన్నారు. కాగా ఉపాధ్యాయుల బదిలీ,పదోన్నతుల లో భాగంగా లక్ష్మీ పల్లి పాఠశాలల్లో నూతంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అశ్విని చంద్రశేఖర్,ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కే కే శ్రీనివాస్, యం.ఏ. బాసిద్, ఉపాధ్యాయులు ఆస్ర ఖాద్రి, దోమ శంకర్, కమల్ రాజ్, మదన్ మోహన్ ,కల్పన, విజయ లక్ష్మీ, సుజాత, చంద్ర శేఖర్, ఏ ఏ పి సి చైర్మన్ వాకిటి అరుణ ,గ్రామస్తులు రాం రెడ్డి, నాగేష్ గౌడ్, చిన్న కాశన్న, బాలయ్య, భాస్కర్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు..



## రాజన్న దత్తత దేవాలయంలో అక్రమ వసూళు

**వేములవాడ, నేటిధాత్రి :**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దత్తత దేవాలయమైన నాంపల్లి శ్రీ లక్ష్మీనారసింహస్వామి ఆలయ నాగ ఫణి (నాగుపాము) దేవాలయంలో శ్రావణ మాసం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో వస్తుండడంపై నిర్వాహకులు దీనిని అదునుగా చూసి దేవాలయంలో నిర్ణయించిన రేట్లకు విరుద్ధంగా అక్రమ వసూలు చేస్తుండడం పై మరియు వారి దురుసు ప్రవర్తన అధిక వసూళ్ల పై భక్తులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు భక్తి భావంతో దేవాలయాలకు వెళ్తున్న భక్తులపై నిర్వాహకుల దురుసు ప్రవర్తనపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్న భక్తులు, ఇప్పటికైనా నిర్ణయించిన రేట్లకు విరుద్ధంగా అక్రమ వసూళ్లు చేస్తున్న మరియు భక్తులపై దురుసుగా ప్రవర్తిస్తున్న నిర్వాహకులపై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి అక్రమ వసూళ్లను అరికట్టాలని భక్తులు కోరుతున్నారు.





## ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

**వీణవంక కరీంనగర్ జిల్లా, నేటిధాత్రి :**
వీణవంక మండల కేంద్రంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పండ్లు పంపిణీ చేశారు అంతరం ఫోటో గ్రాపర్స్ మాట్లాడుతూ ఒక్క క్లిక్తో ఎన్నో భావాలను బాహ్య ప్రపంచానికి తెలియజేసే అద్భుతమైన శక్తి ఒక్క ఫొటోగ్రఫీకే ఉంది.ప్రతీ క్షణాన్ని మన కళ్లెదుట చెదరని జ్ఞాపకంగా నిలిపి ఉంచేది ఫొటో మాత్రమే. కాలగర్భంలో కలిసిపోయిన చరిత్రకూ సజీవ సాక్ష్యం చిత్రమే. మాటల్లో చెప్పలేని వంద భావాలు ఒక్క ఫొటోతో పలికించగలమనేది అక్షరసత్యం అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సంగెం మోహన్,అధ్యక్షులు తాటిపాముల శ్రీనివాస్,ఉపాధ్యక్షులు కంకల రమేష్, కోశాధికారి ఉయ్యాల రమేష్,మాజీ అధ్యక్షుడు పల్లకొండ సుధాకర్,ఫోటో గ్రాఫర్స్ షఫీ,రాజు,సునీల్, సుమన్,దేవరాజ్,సాయి,కిరణ్, శ్రావణ్,సాయి, ప్రవీణ్, విశ్వనాథ్, పాల్గొనడం జరిగింది.



# కుక్కల స్వైర విహారం...

- నవాబుపేట మండల కేంద్రంలో గుంపులుగా తిరుగుతున్న కుక్కలు..
- వాహనాల వెంటపడి పరుగుపెట్టిస్తున్న వీధికుక్కలు..
- గాయాలపాలవుతున్న చిన్నారులు, వాహనదారులు..



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :**
మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా గ్రామాలు, నగరాల్లో కుక్కలు ప్రజలను తీవ్రభయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. నగరం, పట్టణం, గ్రామం అనే తేడా లేకుండా గుంపులు, గుంపులుగా రోడ్లపై తిరుగుతూ చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధులు, సైకిల్, ద్విచక్రవాహనదారులను వెంబడించి పరుగుపెట్టిస్తున్నాయి. వీధికుక్కల స్వైర విహారంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. రాత్రివేళల్లో రోడ్లపైకి గుంపుగుంపులుగా వచ్చి రోడ్లపై నుంచి వెళ్ళే వారిపై దాడులు చేస్తుండడంతో కుక్కలు కనబడితే చాలు తీవ్రభయాందోళనకు గురవుతున్నారు. ప్రతిరోజు జిల్లాలో ఎక్కడో ఒక చోట వీధి కుక్కల బారిన పడి గాయపడిన సంఘటన జరుగుతూనే ఉంది. ఏదైనా సంఘటన జరిగినప్పుడే స్పందించే అధికారులు తరువాత పట్టించుకోవడం లేదు.

### పట్టించుకోని అధికారులు...

జడ్చర్ల నియోజకవర్గం నవాబుపేట మండల కేంద్రంలో వీధి కుక్కలు స్వైర విహారంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.నవాబుపేట గ్రామ పంచాయతీ పరిధిలోని ఏ రోడ్డులో చూసిన కుక్కలు గుంపులు గుంపులుగా దర్శనమిస్తున్నాయి. పాఠశాలలకు వెళ్ళే చిన్నారులు వీటి వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రిపూట ద్విచక్ర వాహనదారుల వెంటపడి మరీ ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఇటీవల స్థానిక 5 వ వార్డులో , మటన్ మార్కెట్ వీధిలో చిన్నారులు కుక్కకాటుకు గురవుతున్నారు. మండల కేంద్రంలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందని వాటిని లేకుండా రూపుమాపాలని పంచాయితీ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. పట్టపగలు జన సంచారం ఉన్న ప్రాంతాల్లో మనుష్యుల మీద పడి కరుస్తున్నాయని వాపోతున్నారు. రాత్రి సమయాలలో వీటి ఆగడాలకు హద్దు, ఆదుపు లేకుండా పోతున్నాయన్నారు. అత్యవసర పనులపై బయటకు రావాలంటే భయాందోళనకు గురి కావలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి ప్రజల సౌకర్యాలకు ఆటంకం కలగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# పశువైద్యాధికారి నిర్లక్ష్యంతో పశు బీమా కోల్పోతున్న రైతు

▶▶గోవు కు వైద్య పరీక్షలు చేయను అని అంటున్న మండల పశు వైద్యాధికారి

▶▶ఉన్నతాధికారుల ఫిర్యాదుతో వేరే డాక్టర్ తో పోస్టుమార్టం చేపించిన వైనం

**తొర్రూర్ డివిజన్, నేటిధాత్రి:**
పశువైద్యాధికారి నోరులేని జీవాలకు వైద్య సహాయం చేసే డాక్టర్ ప్రభుత్వం జీతం తీసుకుంటూ రైతుల పశువులకు వైద్య చేసే జీవాలకు ప్రాణం పోసే అధికారి నేను నీ పశువుకు వైద్యం చేయను సీఎంకు చెప్పుకుంటావో పీఎంకు చెప్పుకుంటావో చెప్పుకో నేను మాత్రం నీ పశువుకు చనిపోయినట్టు సర్టిఫికెట్ ఇవ్వను అని తెగేసి చెప్పడంతో రైతు ఇబ్బందులు పడ్డ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది వివరాల్లోకి వెళితే మండలంలోని వెల్లికట్టే గ్రామానికి చెందిన కొమ్ము యాకయ్య వ్యవసాయం చేస్తే గిట్టుబాటు కావడంలేదని తన కుండబడిన ఎకరం పొలంలో ఆవు పాల షెడ్డును ఏర్పాటు చేసుకొని ఐదు గోవులను సాధుతూ జీవనం గడుపుతున్నాడు ఈ గోవులకు ఇఫ్కో టోక్యో అనే ప్రైవేట్ బీమా కంపెనీలో 70 వేలకు ఇన్సూరెన్స్ కట్టాడు ఈ ఐదు గోవులకు ఒకదానికి అనారోగ్యంతో ఇబ్బందులు పడుతుంటే నాంచారి మదూరు గ్రామానికి చెందిన వైద్య అధికారి రాంప్రసాద్ వచ్చి వైద్య పరీక్షలు చేసి మందులు ఇచ్చినా కూడా నయం కాక గోవు చనిపోయింది దీంతో ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులకు ఫోన్ చేయగా చనిపోయినట్టు మండల పశు వైద్యాధికారి వచ్చి పోస్టుమార్టం చేసి మరణ ధ్రువీకరణ పత్రం ఇస్తే ఇన్సూరెన్స్ వచ్చే విధంగా చూస్తామని కంపెనీ వారు చెప్పడంతో మండల పశువైద్యాధికారి మాధవి కి దరఖాస్తు చేసుకోగా రైతు కొమ్ము యాకయ్యను మూడు గంటలు నిల్చోబెట్టి నేను వైద్య పరీక్షలు చేయను అని చెప్పడంతో స్థానిక ప్రజాప్రతినిధి అయిన పిఎసిఎస్ చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ కాకిరాల హరి ప్రసాదరావుకు తెలుపగా అతను వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ గోపి కి చరవాణిలో ఫిర్యాదు చేయడంతో అతను జిల్లా జెడిఎ కు తెలపడంతో అప్పటికప్పుడు గతంలో పనిచేసిన తేజావత్ వెంకన్న కు చెప్పి వైద్య పరీక్షలు చేసి సర్టిఫికెట్ ఇప్పించారు. వైద్య పరీక్షలు చేయని మండల పశు వద్యాధికారి మాధవి పై స్థానికులు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇటువంటి పశువైద్యాధికారి తొర్రూర్ మండలానికి అవసరమా రైతులకు పశువులకు న్యాయం చేయని అధికారులు వెంటనే ప్రభుత్వానికి సరెండర్ చేసి కొత్త అధికారిని నియమించాలని మండల రైతులు కోరుతున్నారు.

**కొమ్ము యాకయ్య రైతు (గ్రామం వెల్లి కట్టే)**



నేను గతంలో వ్యవసాయం చేసి ఇబ్బందుల వల్ల నా కుండబడిన పొలంలో ఐదు గోవులతో షెడ్డు ఏర్పాటు చేసుకొని గోవులను సాగుతున్న క్రమంలో ఒక గోవు తీవ్ర అనారోగ్యంతో వైద్య పరీక్షలు చేసిన చనిపోయింది చనిపోయిన గోవు పోస్టుమార్టం చేసి సర్టిఫికెట్ మరణ ధ్రువీకరణ పత్రం ఇవ్వమంటే నేను ఇవ్వను ఏం చేసుకుంటావో చేసుకో అని ఎవరు చెప్పినా చేయకపోవడంతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో గతంలో పనిచేసిన డాక్టర్ వెంకన్న వచ్చి పరీక్షలు చేసి ధృవీకరణ పత్రం ఇచ్చాడు మండల పశువైద్యాధికారి మాధవి నీ తప్పించి నూతన అధికారిని రప్పించాలని రైతు కోరారు.

# నేటి మంత్రుల పర్యటనను విజయవంతం చేయండి


➤నేడు జిల్లాకు మంత్రులు జూపల్లి, కొండ, సీతక్క రాక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి, నేటిధాత్రి:**
నేడు రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండ సురేఖ, దానసరి సీతక్క ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఇతర ముఖ్య నేతలు భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ,గణపురం మండల కేంద్రాలలో మంగళవారం పర్యటించనున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం కోటంచ,తిరుమలగిరి శివారు ప్రాంతంలో గల పాండవుల గుట్టలు, బుగులోని జాతర, గణపురం మండల కేంద్రంలోని ఘనప సముద్రం చెరువు కట్ట, గణపేశ్వరాలయం కోటగుళ్లు పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మీడియాతో మాట్లాడుతూ నేడు 20వ తేదీన రాష్ట్ర మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలని కోరారు ముఖ్యంగా పాండవుల గుట్ట పైనుంచి బుగులోని వెంకటేశ్వర స్వామి గుట్టకు నేరుగా వెళ్లేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా గణపసముద్రం చెరువు కట్ట, కోట గుళ్ళు ఇతర అభివృద్ధి పనులు చేసేలా ప్రతిపాదనలు పంపనున్నట్లు ఎమ్మెల్యే సత్యనారాయణ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణపురం మండల కాంగ్రెస్ పార్టీ నేతలు టిపిసిసి సభ్యులు మండల నాయకులు యూత్ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డిండి ఎత్తిపోతల పథకం డిపిఆర్ ను వెంటనే ఆమోదించాలి

▶▶సిపిఎం మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్



**నల్లగొండ జిల్లా, నేటిదాత్రి:**
నల్లగొండ జిల్లాలో నిత్యం కరువు కాటకాలకు గురవుతూ ఫ్లోరైడ్ ప్రాంతాలైన మునుగోడు దేవరకొండ నియోజకవర్గాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్ ను వెంటనే ఆమోదించి సాగునీరు అందించే వరకు మా పోరాటం కొనసాగుతుందని సిపిఎం మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్ అన్నారు. సోమవారం చండూరు మండల పరిధిలోనినేర్మ ట గ్రామం లో"సంతకాల సేకరణ" జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,2016లో జీవో ఎంఎస్ నెంబర్ 107 ద్వారా అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం డిండి ఎత్తిపోతల పథకానికి రోజుకు అర టీఎంసీ చొప్పున 60 రోజులలో, 30 టీఎంసీల నీరు జిల్లాలోని సింగరాజుపల్లి గొట్టిముక్కుల చింతపల్లి లక్ష్మణాపురం శివన్న గూడెం రిజర్వాయర్లు నింపి సాగునీరు అందించడం ద్వారా ఈ మునుగోడు దేవరకొండ ప్రాంతాలను వ్యవసాయ రంగానికి నీరు అందించి అభివృద్ధి చేయాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ రిజర్వాయర్లకు సంబంధించిన పనులు కొంతమేరకు జరిగిన కీలకమైన డి పి ఆర్ ను ఆమోదించకపోవడం అట్లాగే సుమారు 27 కిలోమీటర్ల కాలువని తవ్వే పనులకు సంబంధించిన పర్యావరణ అనుమతుల కోసం లేఖలు రాయకపోవడం ద్వారా ఆ ప్రభుత్వం తీవ్రమైన తప్పిదానికి పాల్పడిందని విమర్శించారు. డిండి ఎత్తిపోతల పథకానికి డిపిఆర్ ఆమోదింపజేసి అధిక నిధులు కేటాయించి ప్రాజెక్టు పూర్తయ్యే వరకు సిపిఎం దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. డిండి ఎత్తిపోతల పథకం సాధన కోసం కొనసాగింపుగా తక్షణమే సంతకాల సేకరణ అన్ని గ్రామాల్లో జరుగుతాయని మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు పోరాటం కొనసాగుతుందన్నారు.. కార్యక్రమంలో బుర్కల శేఖర్, బుర్కల నవీన్, శంకర్, నగేష్, జంగయ్య,మారయ్యతదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



**కరకగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. నేటిధాత్రి:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం , పినపాక మండల అసోసియేషన్ ఆధ్వర్యంలో 185వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం కరకగూడెం మండలంలోని రాళ్ళు వాగు పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద మండల అధ్యక్షులు సిరిశెట్టి కమలాకర్ ఆద్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కీసర సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గుణగంటి సారయ్యలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత కరకగూడెం మండలంలో ఫోటో గ్రాఫర్ లు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కరకగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల ప్రధాన కార్యదర్శి వాగు బోయిన సాంబశివరావు ఏర్పాటు చేసిన ఫోటోగ్రఫీ జెండాను జిల్లా అధ్యక్షులు కీసర సుధాకర్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం మండలంలో ఫోటో గ్రాఫర్ గా పనిచేస్తూ మరణించిన ముంజాల ప్రవీణ్ కుమార్ కుమార్తెల చదువుకోసం పదివేల రూపాయల ఆర్థిక సహాయం రాష్ట్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కీసర సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఫోటో గ్రాఫర్ లను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఫోటో గ్రాఫర్ లు లక్షల రూపాయలు ఖర్చు చేసి కెమెరాలు కొనుగోలు చేసి, వడ్డీలు కట్టలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం గుర్తింపు పొందిన ఫోటో గ్రాఫర్ లకు సబ్సిడీ పై కెమెరాలు అందించాలని కోరారు. అదేవిధంగా గ్రామాలలో నిరుపేద ఫోటో గ్రాఫర్ లకు ఇందిర్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. అదే విధంగా ప్రభుత్వం నుంచి ఫోటోగ్రాఫర్ లకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వాగు బోయిన సాంబశివరావు, కోశాధికారి సతీష్, జిల్లా కమిటీ సభ్యులు రావుల రవి, పూజా కృష్ణ, వెంకటనారాయణ , మాజీ అధ్యక్షులు గుమ్మడివెల్లి ప్రసాద్, సిరి శెట్టి రంజిత్, సాయి, ప్రకాష్, రెండు మండలాల ఫోటో గ్రాఫర్ లు పాల్గొన్నారు.

# ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:**
తంగళ్ళపల్లి మండలం మండపల్లి వయోవృద్ధుల ఆశ్రమంలో రక్షాబంధన్ వేడుకలను నిర్వహించారు రాఖీ బంధన్ వేడుకల్లో వృద్ధులు ఒకరికొకరు రాఖీ కట్టుకొని మిఠాయి తినిపించుకొని రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలియజేస్తూ రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు

# మహిళామణులకు రాఖీ శుభాకాంక్షలు తెలిపిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కొల్చారం( మెదక్), నేటిధాత్రి:**
మహిళామణులకు మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భాగ్యరాజ్ మాట్లాడుతూ మహిళలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, మహిళల సంక్షేమానికి కట్టుబడి అనేక పథకాలు రూపొందించందని ఇప్పటికే ఉచిత బస్సు, 500లకే గ్యాస్, వడ్డీ లేకుండా డ్వాక్రా రుణాలు అందిస్తుందని, మహిళా సాధికారతకై సీఎం రేవంత్ రెడ్డి సారద్యంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, ల సహకారంతో ఉమ్మడి మెదక్ జిల్లాలోని మహిళలందరికి కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రకటించిన అన్ని పథకాలు అందేలా చూస్తామని బుడ్డ భాగ్యరాజ్ అన్నారు.

# ఎమ్మెల్యే అది శ్రీనివాస్ చొరవ తీసుకోవాలి



**నేటిధాత్రి, కథలాపూర్**
కథలాపూర్ మండలంలోని తూర్తి మరియు అంబరిపేట ఇరు గ్రామల మధ్యలో మధులగు ఒర్రె భారీ వర్షంనికి రాకపోకలు నిలిచిపోయాయి తూర్తి గ్రామానికి ప్రధాన రహదారి ఇదే దిక్కు దీనికోసం ఎన్నోసార్లు పోయిన ప్రభుత్వం ఎమ్మెల్యే. కు చాలు సార్లు బ్రిడ్జి కావాలని కలవడం జరిగింది కానీ ఇంతవరకు దీన్ని పట్టించుకునే నాధుడే లేడు కనీసం ఈ ప్రభుత్వము అన్న అందుబాటులో ఉన్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవ తీసుకొని మా సమస్యను పరిష్కరిస్తారని తూర్తి గ్రామం నుండి మేము ప్రభుత్వాన్ని మరియు ఎమ్మెల్యే అది శ్రీనివాస్ కోరడం జరుగుతుంది

# మంత్రుల పర్యటనను విజయవంతం చేయండి

➤రేపు జిల్లాకు మంత్రులు జూపల్లి,కొండ, సీతక్క రాక



**గణపురం నేటిధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలో రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండ సురేఖ, దానసరి సీతక్క ఇతర ముఖ్య నేతలు భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ,గణపురం మండల కేంద్రాలలో మంగళవారం పర్యటించనున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం కోటంచ,తిరుమలగిరి శివారు ప్రాంతంలో గల పాండవుల గుట్టలు, బుగులోని జాతర, గణపురం మండల కేంద్రంలోని ఘనప సముద్రం చెరువు కట్ట గణపేశ్వరాలయం కోటగుళ్లు పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మీడియాతో మాట్లాడుతూరేపు 20వ తేదీన రాష్ట్ర మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలని కోరారు ముఖ్యంగా పాండవుల గుట్ట పైనుంచి బుగులోని వెంకటేశ్వర స్వామి గుట్టకు నేరుగా వెళ్లేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా గణపసముద్రం చెరువు కట్ట, కోట గుళ్ళు ఇతర అభివృద్ధి పనులు చేసేలా ప్రతిపాదనలు పంపనున్నట్లు ఎమ్మెల్యే సత్యనారాయణ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణపురం మండల కాంగ్రెస్ పార్టీ నేతలు టిపిసిసి సభ్యులు మండల నాయకులు యూత్ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాఖీ పండుగ వేడుకలు

▶▶ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకి రాఖీ కట్టిన మహిళలు

▶▶అందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు చెప్పిన ఎమ్మెల్యే గండ్ర



**భూపాలపల్లి, నేటిధాత్రి:**
రాఖి పండుగ సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీదేవి ఆధ్వర్యంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే సత్యనారాయణ రావు మాట్లాడుతూ..రాఖి పర్వదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ ఆడబిడ్డలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రాఖీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆడబిడ్డల ఆత్మగౌరవం, భద్రత, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అనునిత్యం ఆశీస్సులు కురిపించే అక్కాచెల్లెళ్లకు రాఖీ పండుగ శుభాకాంక్షలు అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆడపడుచుల పక్షపాతి అని చెప్పుకొచ్చారు. రక్షాబంధన్ సమయంలో మరోసారి శుభాకాంక్షలు తెలుపుతూ మీకు అన్నివేళలా అన్ని విధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

# లక్ష్మీపల్లి లో ఘనంగా రక్షా బంధన్ వేడుకలు

♦సోదర ప్రేమకు ప్రతీక అశ్విని చంద్రశేఖర్



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:**
అన్నా చెల్లి, అక్కా తమ్ముడి అనుబంధానికి ప్రతీకైన రక్షా బంధన్ వేడుకలు మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం లక్ష్మీ పల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. నేను నీకు రక్ష ...నీవు నాకు రక్ష ... అన్న నినాదంతో మనందరం మన దేశానికి,ధర్మానికి రక్ష అంటూ విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకున్నారు. ఈ సందర్భంగా పరస్పరం మిఠాయిలు తినిపించుకొని రాఖీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త ,పిఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అశ్విని చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు భారతీయ సాంస్కృతి సంప్రదాయాలను,రక్షా బంధన్ ప్రాముఖ్యతను వివరించారు. సోదరుల,సోదరీమణుల ప్రేమ,ఆప్యాయతలకు రక్షా బంధన్ వేడుకలు ఒక ప్రతీకగా నిలుస్తాయన్నారు. విద్యార్థులు ఎంతో ఆనందంగా, ఉల్లాసంగా రాఖీ పర్వదిన వేడుకలు నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం బాసిద్, ఉపాధ్యాయులు ఎస్.కల్పన, ఎ.చంద్ర శేఖర్, విద్యా వాలింటర్ వెంకట్రాములు , మహిళలు ,గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహితంగా రాఖీ పండగ ఎకో ఫ్రెండ్లీ రాఖీ

➤గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు అవగాహన

➤పంచాయతీ కార్యదర్శి పల్లె రజిత...




**చేర్యాల, నేటిధాత్రి:**
మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ రహితంగా ఏకో ఫ్రెండ్లీ రాకిని ప్రోత్సహించి, పర్యావరణాన్ని పరిరక్షించాలని పంచాయతీ కార్యదర్శి పల్లె రజిత గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి పల్లె రజిత మాట్లాడుతూ... ఎకో ఫ్రెండ్లీ రాఖీని ప్రజలు వినియోగించడం వల్ల పర్యావరణం తో పాటు ఆరోగ్యం బాగుంటుందని అలాగే డబ్బులు ఆదా అవుతాయని అని అన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించే ఉద్దేశంతో శుభాసూచికంగా మామిడాకులు, రావి ఆకులు, పువ్వులు, పప్పులతో ఎకో ఫ్రెండ్లీ రాఖీని ఎలా తయారు చేయాలో గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో ప్లాస్టిక్ రహితమే ప్రధాన లక్ష్యమని అన్నారు. అనంతరం విద్యార్థులకు ఏకో ఫ్రెండ్లీ రాఖీలను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, విద్యార్థులు, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, సిఏలు ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సర్కిల్ ఇన్స్పెక్టర్ ను కలిసిన పద్మశాలి సంఘం నేతలు




**రఘునాథపల్లి( జనగామ), నేటిధాత్రి:**
జనగామ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి ఇటీవల నూతనంగా సీఐ బాధ్యతలు చేపట్టడంతో సోమవారం సిఐ కార్యాలయంలో రఘునాథపల్లి మండల పద్మశాలి సంఘం ప్రతినిధులు కలిసి శాలువాతో సన్మానం చేశారు. అనంతరం సిఐ మాట్లాడుతూ జనగామ రూరల్ పరిధిలోని రఘునాథపల్లి, లింగాల గణపురం,చిల్పూర్ మండల పరిధిలోని గ్రామాల ప్రజలు ఏ సమస్యలున్న నేరుగా పోలీస్ స్టేషన్ కు వచ్చి తెలియజేయవచ్చని ఆయన కోరారు. ప్రజలు ప్రతి ఒక్కరూ గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి ఘర్షణకు పంచాయతీలకు తావు లేకుండా ప్రతి ఒక్కరు స్నేహభావం కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ నరేష్ యాదవ్.. జనగామ జిల్లా పద్మశాలి సంఘం ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి నేత,జనగామ జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర పద్మశాలి సంఘం నేత రాపోలు రామ్మూర్తి నేత, కోమల్ల మాజీ సర్పంచ్ వల్లాల అశోక్ నేత, సోషల్ మీడియా జనగామ జిల్లా నాయకులు రాపోలు పృథ్వి నేత తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి గుడి ఆవరణంలో ఘనంగా రాఖీ పండుగ





**గణపురం, నేటిధాత్రి:**
గణపురం మండల కేంద్రంలో శ్రీ నాగలింగేశ్వర స్వా మి రెడ్డి గుడి దేవాలయం వద్ద శ్రావణమాసంలో భాగంగా ఈరోజు రాఖీ పౌర్ణమి సందర్భంగా స్వామివారికి ఉదయం 5 గంటల నుండి 6:30 దాకా ప్రత్యేక అభిషేకము అలంకరణ కార్యక్రమం జరిగింది అదేవిధంగా మహిళలు రాఖీ కార్యక్రమాన్ని కూడా నిర్వహించుకోవడం జరిగింది శ్రీ నాగలింగేశ్వర స్వామి దర్శనాన్ని స్వీకరించి స్వామివారి కృపకు ప్రార్తులు అయ్యారు ఈ కార్యక్రమంలో సురేష్ మోటపోతుల రాజన్న కొయ్యల మొగిలి మార్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# తెలుగు విశ్వవిద్యాలయానికి పాల్కురికి సోమనాథ తెలుగు విశ్వవిద్యాలయం పేరు పెట్టాలి

▶▶డాక్టర్ రాపోలు సత్యనారాయణ
▶▶అధ్యక్షుడు, సోమనాథ కళా పీఠం



**పాలకుర్తి, నేటిధాత్రి:** తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాద్ కేంద్రంగ 1985 డిసెంబర్ 2 నాడు ప్రారంభమైంది. తెలుగు భాష, చరిత్ర, సంస్కృతి, కళలు అధ్యయన, అధ్యాపనలతో పాటు, పరిరక్షణ, పరిశోధనలు ప్రధాన లక్ష్యంగా ఏర్పాటైన సంస్థ ఇది. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు తెలుగు అకాడెమీ మినహా అన్ని అకాడెమీలను రద్దు పరచి ఆ ఊరుమ్మడి బాధ్యతలు నిర్వహించటానికి ఏర్పరచిన బృహత్ సంస్థ తెలుగు విశ్వవిద్యాలయం. ఉమ్మడి రాష్ట్రంలోని వేరు వేరు చోట్ల దీనికి ప్రత్యేక విభాగాలతో కూడిన ప్రాంతీయ పీఠాలు ఉన్నయి. 1998లో ముఖ్యమంత్రి పదవిలో ఉన్న నారా చంద్రబాబు నాయుడు ఈ విశ్వవిద్యాలయం పేరును పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంగా మార్పు చేసింద్రు. ఆ మార్పు ఎవరు అడుగక పోయినా, ఎవరికీ ఇష్టం లేకపోయినా, అధికారంలో ఉన్న వారి అభీష్టం మేరకు అట్లా జరిగి పోయింది. దానితో సాధారణ జనం తెలుగును మింగి కేవలం పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం అనటం దాకా పోయింది. తేరుకున్న తెలుగు అభిమానులు మొదటి వలె తెలుగు విశ్వవిద్యాలయం, లేదా పి ఎస్ తెలుగు విశ్వవిద్యాలయం అనటం అలవాటు చేసుకొన్నరు. పి ఎస్ కు తెలుగు అభిమానులు ఇచ్చుకున్న పూర్తి రూపం పాల్కురికి సోమనాథ. తొలి తెలుగు కవి పాల్కురికి సోమనాథుడు. సోమనాథుని కంటె పూర్వం దాదాపు అందరూ అనువాద కవులే! అన్నీ సంస్కృత భూయిష్ట అనువాద రచనలే! జన వ్యవహారంలోని జాను తెలుగుకు కావ్య గౌరవం కలిగించి, దేశి ఛందస్సులను దేదీప్యమాన పరచి, సామాన్యులను కథా నాయకులుగా చేసి, స్వతంత్ర రచనలు కూర్చిన అసమాన కవి పండితుడు సోమనాథుడు. బసవ తత్వాన్ని ఆలంబన చేసుకొని సర్వ మానవ సమానత్వం ప్రబోధించిన సామాజిక విప్లవ కవి ఆయన. తెలుగు, కన్నడ, సంస్కృతాలతో పాటు, దాక్షిణాత్య భాషల గురించి తెలుసుకోవాలన్నా, సామాజిక, శాస్త్ర విజ్ఞాన పరిజ్ఞానం గ్రహించాలన్నా, మధ్య యుగాల చరిత్ర, సంస్కృతి అర్థం చేసుకోవాలన్నా పాల్కురికి సోమనాథుడే ఏకైక ఆదరువు. సోమనాథునితో సమానమైన కవి ఇంతవరకు లేడు, రాబోడు. సి పి బ్రౌన్, బండారు తమ్మయ్య, దివాకర్ల వెంకటావధాని, చిలుకూరి నారాయణరావు, తిమ్మావజ్జల కోదండరామయ్య, తిరుమల రామచంద్ర, ముదిగొండ శివప్రసాద్, వేణుముద్దల నరసింహారెడ్డి వంటి పండిత ప్రకాండులెందరో నిగ్గు తేల్చిన నిజాలు ఇవి. పోతన, వేమన, అన్నమయ్యల మీద సోమన ప్రభావం ఉన్న విషయం కూడా అందరికీ తెలుసు. ఆ కాలం నుంచి అత్యాధునికుల వరకు సోమనాథుని ఆరాధించని వారు లేరు, ఆయన గురించి వ్రాయని వారు లేరు. తెలుగు విశ్వవిద్యాలయం పక్షాన ఉపాధ్యక్షులు సి నారాయణరెడ్డి సోమనాథుని రచనలను అచ్చు వేయించింద్రు. ప్రచురణల విభాగం సంచాలకులు జయధీర్ తిరుమలరావు ప్రత్యేక శ్రద్ధ తీసుకొన్నరు. పేర్వారం జగన్నాథం 1994లో మూడు రోజుల పాటు పాలకుర్తి గ్రామంలో సోమనాథుని అష్టశత జయంతి ఉత్సవాలు నిర్వహించింద్రు. పాలకుర్తిలో సోమనాథుని శిలా విగ్రహం ప్రతిష్ఠ చేయించింద్రు. ఎన్ గోపి సోమనాథునిచే ప్రభావితుడైన వేమన మీద సాధికార పరిశోధన చేసిన వ్యక్తి. ఎస్ వి సత్యనారాయణ విశ్వవిద్యాలయంకు పాల్కురికి సోమనాథుని పేరు పెట్టాలని బహిరంగ ప్రకటన చేసిన అభిమాని. అనుమాండ్ల భూమయ్య పాల్కురికి సాహిత్య పీఠం ఏర్పాటు చేసి బృహత్ వ్యాస సంకలనాన్ని అచ్చు వేయించింద్రు. ఆపద్ధర్మ ఉపాధ్యక్షులుగ పనిచేసిన కొంక యాదగిరి తెలుగు అకాడెమీ ద్వారా సోమనాథునిపై గ్రంథాలు వ్రాయించింద్రు. తంగెడ కిషన్ రావు విశ్వవిద్యాలయంకు పాల్కురికి సోమనాథుని పేరు సూచిస్తూ ప్రభుత్వానికి తీర్మానం పంపింద్రు. బయట విశ్వవిద్యాలయాలలోను, వ్యక్తులు, సంస్థల ద్వారా సోమనాథుని మీద గణనీయ పరిశోధనలు జరిగినయి. వెల్దండ నిత్యానంద రావు ఈ పరిశోధనల మీద ఒక బిబ్లియోగ్రఫి విడుదల చేసింద్రు. బసవ సంక్షేమ సమితి, ఓం నమః శివాయ సాహిత్య సాంస్కృతిక పరిషత్తు సోమనాథుని సాహిత్యాన్ని ప్రచురణ చేస్తున్నయి. అక్కిరాజు రమాపతి రావు, రవ్వ శ్రీహరి వంటి పండితులు సోమనాథుని రచనలను వచనంలో వ్రాసింద్రు. కాకతీయ విశ్వవిద్యాలయం, జోగిపేట ప్రభుత్వ కళాశాల సోమనాథుని మీద గొప్ప సదస్సులు నిర్వహించి పరిశోధనా పత్రాలను పుస్తకంగా తెచ్చినయి. వే న రెడ్డి గారి పరిశోధనను కసిరెడ్డి వెంకటరెడ్డి, అంపశయ్య నవీన్, దహగం సాంబశివరావు, గన్నమరాజు గిరిజామనోహర్ బాబు అచ్చు లోనికి తెచ్చింద్రు. తెలంగాణ మలిదశ ఉద్యమ కాలంలో "తెలంగాణ ఆదికవి పాల్కురికి సోమనాథుడు" అని ద్వానా శాస్త్రి చేసిన ప్రతిపాదన ఉద్యమానికి ఊతాన్ని ఇచ్చింది. జూకంటి జగన్నాథం ఈ అంశాన్ని నెత్తి కెత్తుకున్నరు. అందెశ్రీ, గోరటి వెంకన్న, దేశపతి శ్రీనివాస్, పిల్లలమర్రి రాములు వ్రాసిన పాటలు ఉర్రెత్తించినయి. తెలంగాణ ఏర్పడిన తరువాత ప్రభుత్వం సోమనాథుని జన్మస్థలం పాలకుర్తిని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి పరచటానికి చర్యలు చేపట్టింది. పాలకుర్తిలో సోమనాథుని భారీ శిలా విగ్రహాన్ని చేయించి పెట్టింది. సోమనాథుని తెలంగాణ ఆదికవిగా ప్రకటించింది. తెలుగు విశ్వవిద్యాలయంకు పాల్కురికి సోమనాథుని పేరు పెట్టాలని సోమనాథ కళా పీఠం, వరంగల్ రచయితల సంఘం, ఇతర వ్యక్తులు, సంఘాలు చేస్తున్న విజ్ఞాపనల పట్ల సానుకూలంగా స్పందించింది. తెలుగు విశ్వవిద్యాలయం రాష్ట్ర విభజన చట్టం షెడ్యూల్ 10 లో ఉన్నది. అవశేష ఆంధ్రప్రదేశ్ లో రెండవ విడత ప్రభుత్వం విభజన పట్ల ఆసక్తి కనపరచ లేదు. రాష్ట్ర విభజన జరిగి 10 సంవత్సరాలు పూర్తి అయినయి. ఇప్పుడు విశ్వవిద్యాలయం విభజన తప్పదు. అవశేష అంధ్రప్రదేశ్ వాటాకు వచ్చిన దానిని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం అనే కొనసాగించు కొంటది. వలస పాలన గుర్తులు వదిలించు కోవటానికి పేరు మార్చు కోవలసిన అవసరం తెలంగాణకు తప్పది. ఈ పరిస్థితులలో 2024 ఆగస్ట్ 2 న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్పుపై అసెంబ్లీలో చేసిన ప్రకట న తెలంగాణ ఉద్యమకారులను ఆశ్చర్యా నికి గురి చేసింది. అందరికి ఆమో దం అయితె సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టుకుందామని ముఖ్యమం త్రి ప్రకటన సారాంశం. సురవరం ప్రతాపరెడ్డి తెలంగాణ వైతాళికుడే! ఒక విశ్వవిద్యాలయంకు పేరు పెట్ట తగిన వ్యక్తియే. కానీ, అది తెలుగు విశ్వవిద్యాలయానికి మాత్రం కాదు. పాలమూరు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి పేరు తగినట్టు ఉంటది. తెలుగు విశ్వవిద్యాల యంకు తెలంగాణ ఆదికవి పాల్కురి కి సోమనాథుని పేరు తప్ప మరేదీ పొసగదు.



డాక్టర్ రాపోలు సత్యనారా యణ
అధ్యక్షులు సోమనాథ
కళాపీఠం
పాలకుర్తి, జనగామ జిల్లా
ఫోన్: 9440163211

# ఉత్తరకొరియాలో అధ్యక్షుడి భార్యే కూడా ఆడమన్నట్లు ఆడాల్సిందే..!




**ఉత్తర కొరియా, నేటిధాత్రి:** ఉత్తర కొరియా దేశాన్ని భూమిపైనే ఉన్న మరో ప్రపంచమని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. దేశాలన్నిటిలో నార్త్ కొరియా రూటే సపరేటుగా ఉంటుంది. ప్రపంచంతో సంబంధం లేని ఆ దేశంలో జీవించడం అంత ఈజీ కాదు. అక్కడి పరిస్థితులు మిగతా దేశాల కంటే భిన్నంగా ఉంటాయి. ఉత్తర కొరియా నియంత కిమ్ అత్యంత కఠినంగా ఉంటాడు. ఆయన తీసుకునే కఠిన నిర్ణయాలు, విధించే ఆంక్షల గురించి అంతర్జాతీయ మీడియాలో తరచూ కథనాలు వస్తూనే ఉంటాయి. అయితే అక్కడి ప్రజలకు కూడా వారి అధ్యక్షుడు, అతడి కుటుంబసభ్యుల గురించి మాత్రమే తెలుసు. అంతేకాదు కిమ్‌ను వాళ్లు దైవంగా భావిస్తారు. కానీ ఇదంతా బయటకు మాత్రమే. నిజంగా అక్కడి ప్రజల మనసులో మాత్రం అతడు లేడు. అయితే వారు ఈ విషయాన్ని బయటకు చెప్పలేరు. ఇక కిమ్ భోగాల గురించి చెప్పుకుంటూ పోతే జీవితమే సరిపోదు. అక్కడి ప్రజలకు అతను పెట్టే రూల్స్ చిత్ర విచిత్రంగా ఉంటాయి. కిమ్ ప్రభుత్వ ఆంక్షలను ఎవరైనా ఉల్లంఘిస్తే వారికి కఠినమైన శిక్షలు విధిస్తారు. ఈ భయానక నిబంధనలు కేవలం అక్కడి ప్రజలకు మాత్రమే కాదు. కిమ్ భార్య రిసోల్ జూ లూనార్ పరిస్థితి కూడా అంతే. ఎందుకంటే కిమ్ అక్కడి ప్రజలకు మాత్రమే కాదు, తన భార్యకు కూడా ఎన్నో రూల్స్ పెట్టాడు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. కిమ్ భార్య మంచి గాయని, చీర్ లీడర్. అయితే ఆమెను కిమ్ తండ్రి, నియంత కిమ్ జంగ్ ఇల్ ఓ కార్యక్రమంలో చూశాడు. 2008లో గుండె నొప్పితో బాధపడుతున్న ఇల్.. రిసోల్‌ను పెళ్లి చేసుకోవాలని కిమ్‌ని ఆదేశించాడు. దాంతో కిమ్ 2009లో ఆమెను బలవంతంగా పెళ్లి చేసుకున్నాడని మీడియాలో కథనాలు వచ్చాయి. అంతేకాదు పెళ్లి తర్వాత కిమ్ తన భార్య పేరు కూడా మార్చేశాడట. పెళ్లయిన నాటి నుంచి ఇప్పటి వరకు ఆమెను తన తల్లిదండ్రులతో కూడా కలవనివ్వలేదట. చివరికి ఆమె వేసుకునే దుస్తుల విషయంలో కూడా ఆమెకు స్వేచ్ఛ లేదట. అతనికి నచ్చిన దుస్తులే వేసుకోవాలట. అంతేకాదు హెయిర్ స్టైల్ కూడా కిమ్‌కు నచ్చినట్టే ఉండాలట. ఆమె ఒంటరిగా బయటకు వెళ్లడానికి అనుమతి లేదట. కేవలం తనతో మాత్రమే ఆమె ఇంటి నుంచి బయట అడుగుపెట్టాలట. కిమ్ దంపతులకు 2010లో మొదటి బిడ్డ జన్మించింది. ఆ తర్వాత కొన్నేళ్లకు మరో బిడ్డ జన్మించింది. ఇలా ఇద్దరూ ఆడపిల్లలే పుట్టడంతో కిమ్ సంతోషంగా లేడట. మగ బిడ్డ జన్మించే వరకు పిల్లలను కనాల్సిందేనని భార్యను ఆదేశించాడట. ఈ క్రమంలో ఇటీవల కిమ్ భార్య మరో బిడ్డను కన్నది. అయితే ఆ బిడ్డ ఆడబిడ్డా, మగబిడ్డా అనే విషయం ఇంకా బయటికి రాలేదు. కానీ మగ బిడ్డ జన్మించినట్లు కొన్ని మీడియా సంస్థలు చెబుతున్నాయి. కట్టుకున్న భార్యపట్ల కూడా ఇంత కఠినంగా వ్యవహరించే కిమ్ పాలనలో సామాన్య ప్రజలకు సంతోషం ఉంటుందా..? అంత భయంకర పరిస్థితుల్లో ఎవరైనా స్వేచ్ఛగా జీవించగలరా..? అందుకే ఉత్తరకొరియా అంటే అదో ప్రత్యేక ప్రపంచం. ప్రపంచంలోని అన్ని దేశాలు వేరు, ఆ ఒక్క దేశం వేరు. ఆ దేశ అధ్యక్షుడి కర్ణకఠోర నియంతృత్వ ధోరణే అందుకు కారణం.

# మహారాష్ట్రలో సిమెంట్ వెల్లుల్లి




**ముంబై, నేటిదాత్రి:** కాదేదీ నకిలీకి అనర్హం అన్నట్టుగా ఇప్పటికే నకిలీ కోడిగుడ్లు, నకిలీ బియ్యం మార్కెట్లో దర్శనమిస్తూ ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుకుంటుండగా, ఇప్పుడు మార్కెట్ల ను నకిలీ వెల్లుల్లి కూడా ముంచెత్తనుంది. సిమెంట్ తో తయారు చేసిన నకిలీ వెల్లుల్లి మహారాష్ట్రలోని అకోలాలో దర్శనమివ్వడంతో ఇప్పుడు దానికి సంబంధించిన వీడియో సోషల్ మీడి యాలో వైరల్‌గా మారింది. ఆ వీడియో లో కన్పిస్తు న్న వెల్లిగడ్డను చూస్తే మామూలు వెల్లిగడ్డలానే కన్పించింది. అయితే దాని రేక ఒకటి తీసి చూడగా, లోపలి భాగమంతా సిమెంట్‌తో నిండి గట్టిగా ఉండటం చూసేవారికి షాక్‌ను కలిగిస్తు న్నది. వెల్లిగడ్డ పై పొర మాత్ర మే అలాగే ఉంచి లోపలంతా సిమెంట్ ను నింపి మార్కెట్లోకి వదులుతున్నారు. సిమెంట్‌తో చేసిన నకిలీ వెల్లుల్లి అసలు స్టాక్ లో కలిపి అమ్మేస్తున్నారని అనుమానిస్తున్నారు.

## పోకిరీల స్టంట్లతో విసుగెత్తి

బెంగళూరు: బైక్ విన్యాసాలు చేస్తున్న వారిపై విసుగు చెందిన ప్రయాణికులు వారికి బుద్ధి చెప్పే ప్రయత్నం చేశారు. ఈ నెల 15న బెంగళూరులోని అదకమరనహల్లి దగ్గర రద్దీగా ఉండే 48 జాతీయ రహదారిపై స్టంట్స్ చేస్తున్న బైకర్లపై ఆగ్రహం చెందిన కొందరు ప్రయాణికులు మూడు బైక్‌లను ఫ్లై ఓవర్ నుంచి కిందకు తోసేశారు. బైక్ విన్యాసాలపై జూన్ వరకు ట్రాఫిక్ పోలీసులు 225 కేసులను నమోదు చేశారు. ఇప్పటివరకు బైక్ విన్యాసాలు చేసిన 9 మంది డ్రైవింగ్ లైసెన్స్‌లను సస్పెండ్ చేశారు. గత రెండేండ్లలో బైక్ విన్యాసాలపై 552 కేసులు నమోదయ్యాయి.

# నాలుక రంగును చూసి వ్యాధులలను గుర్తించే కృత్రిమ మేధ

**దేస్క్, నేటిదాత్రి:**




బీజింగ్: నాలుక రంగును చూసి రియల్ టైమ్‌లో 98 శాతం కచ్చితత్వంతో వ్యాధులను గుర్తించే కృత్రిమ మేధ(ఏఐ) కంప్యూటర్ అల్గారిథమ్‌ను సృష్టించినట్టు ఇరాక్, ఆస్ట్రేలియా పరిశోధకులు వెల్లడించారు. అసోసియేట్ ప్రొఫెసర్ అలీ అల్-నజీ అధ్యయనం ప్రకారం మధుమేహ రోగుల నాలుక పసుపు రంగులో, క్యాన్సర్ రోగుల నాలుక తరచూ మందమైన పూతతో ఊదా రంగులో, బ్రెయిన్ స్ట్రోక్ రోగుల్లో ఎరుపు రంగులో ఉంటుంది. నాలుక చిత్రాల ద్వారా రోగమేదో కనిపెట్టడానికి చైనా సంప్రదాయ వైద్యం తనకు స్ఫూర్తిని ఇచ్చిందని నజీ తెలిపారు. 5,200 చిత్రాలను ఉపయోగించి నాలుక రంగును బట్టి వ్యాధిని నిర్ధారించడంలో ఈ ఏఐ నమూనాకు శిక్షణ ఇచ్చారు. చిత్రాలను బట్టి వ్యాధి ఏమిటో ఏఐ సరిగ్గా అంచనా వేసింది.

వాషింగ్టన్: కొవిడ్ కొత్త వేరియెంట్ 'కేపీ.2' అమెరికాను వణికిస్తున్నది. దవాఖానల్లో చేరుతున్నవారి సంఖ్య పెరుగుతున్నది. ప్రతి 10 లక్షల మందికి ఒకటి నుంచి నాలుగుకు పెరిగింది. 2022 జూలై తర్వాత, మురుగునీటిలో వైరల్ యాక్టివిటీ (ఆగస్టు 10న 8.82) అత్యధిక స్థాయికి చేరుకుంది. వేసవి సీజన్‌లో కరోనా వ్యాప్తి ఎక్కువగా ఉందని సీడీసీ గణాంకాలు చెబుతున్నాయి. ' శాంపిల్స్‌లో 100% 'సార్స్-కోవ్-2'ను గుర్తించాం' అని వేస్ట్‌వాటర్ స్కాన్' ప్రోగామ్ డైరెక్టర్ మార్లినె అన్నారు. స్కూళ్ల సెలవులు ముగిసాక, కేసుల సంఖ్య పెరిగే అవకాశముందని వైద్య వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఎఫ్‌డీఏ అనుమతులు వస్తే, కేపీ.2 వేరియెంట్‌కు కొత్త వ్యాక్సిన్ ఈ ఏడాది సెప్టెంబర్‌లో అందుబాటులో వస్తుందని తెలిసింది.

## అమెరికాలో మళ్లీ కరోనా కలవరం!

# అమెరికాను వణికిస్తున్న కొవిడ్ కొత్త వేరియెంట్


**వాషింగ్టన్, ననేటిధాత్రి:** కొవిడ్ కొత్త వేరియెంట్ 'కేపీ.2' అమెరికాను వణికిస్తున్నది. దవాఖానల్లో చేరుతున్నవారి సంఖ్య పెరుగుతున్నది. ప్రతి 10 లక్షల మందికి ఒకటి నుంచి నాలుగుకు పెరిగింది. 2022 జూలై తర్వాత, మురుగునీటిలో వైరల్ యాక్టివిటీ (ఆగస్టు 10న 8.82) అత్యధిక స్థాయికి చేరుకుంది. వేసవి సీజన్‌లో కరోనా వ్యాప్తి ఎక్కువగా ఉందని సీడీసీ గణాంకాలు చెబుతున్నాయి. 'శాంపిల్స్‌లో 100% 'సార్స్-కోవ్-2'ను గుర్తించాం' అని వేస్ట్‌వాటర్ స్కాన్' ప్రోగామ్ డైరెక్టర్ మార్లినె అన్నారు. స్కూళ్ల సెలవులు ముగిసాక, కేసుల సంఖ్య పెరిగే అవకాశముందని వైద్య వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఎఫ్‌డీఏ అనుమతులు వస్తే, కేపీ.2 వేరియెంట్‌కు కొత్త వ్యాక్సిన్ ఈ ఏడాది సెప్టెంబర్‌లో అందుబాటులో వస్తుందని తెలిసింది.



## నాలుక రంగుతో వ్యాధుల నిర్ధారణ!

బీజింగ్: నాలుక రంగును చూసి రియల్ టైమ్‌లో 98 శాతం కచ్చితత్వంతో వ్యాధులను గుర్తించే కృత్రిమ మేధ(ఏఐ) కంప్యూటర్ అల్గారిథమ్‌ను సృష్టించినట్టు ఇరాక్, ఆస్ట్రేలియా పరిశోధకులు వెల్లడించారు. అసోసియేట్ ప్రొఫెసర్ అలీ అల్-నజీ అధ్యయనం ప్రకారం మధుమేహ రోగుల నాలుక పసుపు రంగులో, క్యాన్సర్ రోగుల నాలుక తరచూ మందమైన పూతతో ఊదా రంగులో, బ్రెయిన్ స్ట్రోక్ రోగుల్లో ఎరుపు రంగులో ఉంటుంది. నాలుక చిత్రాల ద్వారా రోగమేదో కనిపెట్టడానికి చైనా సంప్రదాయ వైద్యం తనకు స్ఫూర్తిని ఇచ్చిందని నజీ తెలిపారు. 5,200 చిత్రాలను ఉపయోగించి నాలుక రంగును బట్టి వ్యాధిని నిర్ధారించడంలో ఈ ఏఐ నమూనాకు శిక్షణ ఇచ్చారు. చిత్రాలను బట్టి వ్యాధి ఏమిటో ఏఐ సరిగ్గా అంచనా వేసింది.

# తన పాదాలకు మసాజ్ చేయలేదని తండ్రిని చంపిన కొడుకు



**ముంబై, నేటిదాత్రి:** సాధారణంగా వృద్ధులైన తల్లిదండ్రులకు కుమారులు సేవలు చేయాల్సి ఉంటుంది. అయితే ఒక కుమారుడు దీనికి వ్యతిరేకంగా వ్యవహరించాడు. తన పాదాలకు మసాజ్ చేయమని తండ్రిని బలవంతం చేశాడు. వృద్ధుడైన ఆ తండ్రి నిరాకరించడంతో కొట్టి చంపాడు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఈ సంఘటన జరిగింది. నవాబ్‌పురా ప్రాంతంలో నివసించే 62 ఏళ్ల దత్తాత్రేయ షెండేకు ఇద్దరు కుమారులు. గతంలో నేర చరిత్ర ఉన్న 33 ఏళ్ల చిన్న కుమారుడు కుశాల్ అలియాస్ ఇంగా షెండే శనివారం సాయంత్రం తన పాదాలకు మసాజ్ చేయమని తండ్రితో అన్నాడు. వృద్ధుడైన తండ్రి దీనికి నిరాకరించడంతో అతడు ఆగ్రహించాడు. తండ్రి ఛాతి, కడుపు, పక్కటెముకలు, తలపై కొట్టాడు. కాగా, పెద్ద కుమారుడు ప్రణవ్ జోక్యం చేసుకుని తండ్రిని కాపాడేందుకు ప్రయత్నించి విఫలమయ్యాడు. తమ్ముడు బెదిరించడంతో సహాయం కోసం పొరుగువారి ఇంటికి వెళ్లాడు. ప్రణవ్ తిరిగి వచ్చేసరికి వృద్ధుడైన తండ్రి గాయాలతో అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. ఆయనను ఆసుపత్రికి తరలించగా మరణించినట్లు డాక్టర్లు చెప్పారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు తండ్రిని చంపిన చిన్న కుమారుడు కుశాల్‌ను అరెస్ట్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఉదంపూర్‌లో రెచ్చిపోయిన ముష్కరులు

♦కాల్పుల్లో సీఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ వీరమరణం



**దేస్క్, నేటిధాత్రి:** జమ్మూ కశ్మీర్‌లోని ఉదంపూర్‌లో సోమవారం సీఆర్పీఎఫ్ బృందంపై ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో ఓ ఇన్‌స్పెక్టర్ వీరమరణం పొందినట్లు సమాచారం. ప్రస్తుతం సంఘటనా స్థలంలో భద్రతా బలగాలను మోహరించారు. ప్రస్తుతం ఉగ్రవాదులు, భద్రతా బలగాలకు మధ్య కాల్పులు జరుగుతున్నాయి. ఉదంపూర్‌లోని రామ్‌నగర్లోని చీల్ ప్రాంతంలో సీఆర్పీఎఫ్ బృందం సాధారణ పెట్రోలింగ్‌ను నిర్వహిస్తున్నది. ఈ క్రమంలో ఉగ్రవాదులు ఒక్కసారిగా విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో సీఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ కుల్దీప్ వీరమరణం పొందారని ఓ అధికారి తెలిపారు. అయితే, ఉగ్రవాదులకు స్థానికులు సహకారం అందిస్తున్నట్లుగా అధికారులు అనుమానిస్తున్నారు. ఇంతకు ముందు 7న ఉదంపూర్‌లోని బసంత్‌గఢ్ ప్రాంతంలో భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ప్రతికూల వాతావరణం, పొగమంచులో ఉగ్రవాదులు తప్పించుకున్నారు. ఉదంపూర్‌లోని బసంత్ పూర్ ఎగువన ఉన్న అటవీ ప్రాంతంలో గత కొద్దినెలలుగా ఉగ్రవాదులు దాక్కున్నట్లుగా భావిస్తున్నారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై బలగాలకు సమాచారం అందుతున్నది. అయితే, సహాయం అందించే వారు లేకపోతే అటవీ ప్రాంతంలో ఇంతకాలం దాక్కోవడం సాధ్యం కాదని ఆర్మీ వర్గాలు భావిస్తున్నాయి. సమాచారం మేరకు ఉగ్రవాదులు స్థానికంగా ఏదో ఒక ప్రదేశంలో ఆశ్రయం పొందుతున్నారని.. ప్రస్తుతం అడవులు, పర్వతాలు గుజ్జర్, బకర్వాల్‌లో అనేక శిబిరాలు ఉన్నట్లుగా అంచనా. ఉగ్రవాదులు బెదిరింపులకు పాల్పడుతూ భోజన ఏర్పాట్లు చేసుకుంటున్నారనే అనుమానాలు సైతం ఉన్నాయి. గత ఏప్రిల్ నుంచి ఈ ప్రాంతంలో ఉగ్రవాద కదలికలపై భద్రతా బలగాలకు సమాచారం ఉన్నది.

# కేటీఆర్ కి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ బన్నాల గీతా

**ఉప్పల్, నేటిధాత్రి:**

రాఖీ పండుగను పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఐటీ శాఖ మంత్రివర్యులు సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ కి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ చిల్కానగర్ డివిజన్ మహిళా నాయకురాలతో కలిసి పెద్ద ఎత్తున ప్రైవేట్ బస్సులో బిఆర్ఎస్ భవన్ కు తరలి వెళ్లి కేటీఆర్ కి రాఖీ కట్టి రాఖి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ మహిళ నాయకురాలు సుభద్ర, ఆండాలు, అనసూయ, సత్యవతి, లక్ష్మి, షైనాజ్, జయమ్మ, శారద, ఉమా, విజయలక్ష్మి, కనకధార, అంజలి, హేమలత, రాహులమ్మ ,కుమారి, రూప, రేణుకా, విజయ, సెట్ ట్రాక్, బాలు యాదవ్, గణేష్ ముదిరాజ్, బంటి గౌడ్, మరియు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.








# బాక్సాఫీస్‌ను షేక్ చేస్తోన్న శ్రద్ధాకపూర్ స్త్రీ 2

బాలీవుడ్ భామ శ్రద్ధా కపూర్ రాజ్ కుమార్ రావు కాంబో రిలీజైన సీక్వెల్ 'స్త్రీ 2' అమర్ కౌశిక్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం హార్రర్ కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కింది. పంకజ్ త్రిపాఠి కీలక పాత్రలో నటించిన ఈ ప్రాజెక్ట్ ఆగష్టు 15న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైన విషయం తెలిసిందే. ఇప్పటికే ఓపెనింగ్ డేన ఫైటర్, కల్కి 2898 ఏడీ (హిందీ) వసూళ్లను అధిగమించి ఈ ఏడాది హిందీ సినిమాలో బిగ్గెస్ట్ ఓపెనర్‌గా నిలిచింది. తాజాగా మరో అరుదైన మార్క్‌తో వార్తల్లో నిలిచింది. 4 రోజుల్లోనే 200 కోట్ల క్లబ్‌లోకి చేరిపోయి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ఇప్పటివరకు రూ.204 కోట్లు రాబట్టింది. నేడు రక్షాబంధన్ కావడంతో కలెక్షన్లు మరింత పెరిగే అవకాశముందని ట్రేడ్ విశ్లేషకులు చెబుతున్నారు. ఓ వైపు వేదా, మరోవైపు ఖేల్ ఖేల్ మే చిత్రాలున్నప్పటికీ బాక్సాఫీస్ వద్ద రికార్డు వసూళ్లతో స్క్రీనింగ్ అవుతోంది. ఈ స్పీడు ఇలాగే కొనసాగితే రెండో వారం ముగిసే లోపు రూ.400 కోట్ల క్లబ్‌లోకి చేరినా ఆశ్చర్యపోనవసరం లేదని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. ఫస్ట్ లుక్, ట్రైలర్‌కు సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేయడంలో కీ రోల్ పోషించాయని చెప్పాలి. ఈ చిత్రంలో అభిషేక్ బెనర్జీ, అపరశక్తి ఖురానా తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించారు.

# 'కన్నప్ప' నుంచి మరో పాత్రను రివీల్ చేసిన మేకర్స్



మంచు విష్ణు 'కన్నప్ప' నుంచి మరో పాత్రను రివీల్ చేసిన మేకర్స్. బాలీవుడ్ నటుడు ముఖేష్ రిషి కంపడు అనే పాత్రలో నటిస్తున్నట్లు తెలిపింది. ఈ సినిమాకు సంబంధించి ఒక్కొక్క క్యారెక్టర్‌ను చిత్రయూనిట్ విడుదల చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే తమిళ నటుడు శరత్ కుమార్ నాథనాధుడు అనే పాత్రలో నటిస్తున్నట్లు ప్రకటించిన కన్నప్ప టీం ఆ తర్వాత సీనియర్ నటి మధుబాల 'పన్నగ' అనే చెంచుల దొరసాని పాత్రలో కనిపించబోతుందని.. తెలుగు సీనియర్ నటుడు దేవరాజ్ 'ముండడు' అనే ఎరుకల దొర పాత్రలో నటుడు సంపత్ రామ్ భిల్లు జాతి దొర చండుడు అనే పాత్రలో నటిస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పుడు తాజాగా మరో పాత్రను విడుదల చేసింది కన్నప్ప టీం. ఈ సినిమాలో సీనియర్ నటుడు ముఖేష్ రిషి కంపడు అనే పాత్రలో నటిస్తున్నట్లు ప్రకటించింది. పులిందులు అత్యంత పురాతనమైన జాతి, సదాశివ కొండల్లో నివసిస్తుంటారు. వంశ పారంపర్యంగా పవిత్రమైన వాయు లింగాన్ని సంరక్షిస్తున్న ఈ పులింద జాతిని భద్ర గణం అంటారు. భద్ర గణాన్ని నడిపించే నాయకుడే కంపడు అంటూ ముఖేష్ రిషి పోస్టర్‌ను విడుదల చేసింది. ఇతనితో పాటు టాలీవుడ్ నటుడు బ్రహ్మాజీ గవ్వరాజు అనే పాత్రలో నటిస్తున్నట్లు పోస్టర్‌ను విడుదల చేసింది. మంచు ఫ్యామిలీ నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు. హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు.





# అల్లు అర్జున్‌కు పోటీగా వస్తున్న విక్కీ కౌశల్

బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ అల్లు అర్జున్‌కు పోటీగా వస్తున్నాడు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటిస్తున్న తాజా చిత్రం పుష్ప 2. బ్లాక్ బస్టర్ మూవీ పుష్పకు సీక్వెల్‌గా రాబోతున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. సుకుమార్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 06న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఇదే రోజున బాలీవుడ్ నుంచి మరో ప్రెస్టీజియస్ మూవీ రాబోతుంది. బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ఛావా ఈ సినిమాను కూడా డిసెంబర్ 06న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ తాజాగా ప్రకటించారు. దీంతో ఈ రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద తలపడబోతున్నట్లు తెలుస్తుంది. అల్లు అర్జున్‌కు పుష్ప సినిమాతో బాలీవుడ్‌లో చాలా పాపులారిటీ వచ్చింది. ముఖ్యంగా తెలుగులో కంటే పుష్ప చిత్రం బాలీవుడ్‌లోనే ఎక్కువ వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమాకు ఇప్పుడు ఛావా గట్టి పోటి ఇవ్వబోతున్నట్లు తెలుస్తుంది. ఎందుకంటే చావా చిత్రం మహారాష్ట్ర చక్రవర్తి ఛత్రపతి శివాజీ మహారాజ్ బయోపిక్‌గా రాబోతుంది. ఈ సినిమాలో శివాజీగా విక్కీ నటిస్తున్నాడు. దీంతో ఈ రెండు సినిమాలపై భారీ అంచనాలు ఉండబోతున్నాయి. మరోవైపు ఈ రెండు సినిమాలలో కథానాయికగా రష్మిక మందన్న నటిస్తుంది.







# బాలీవుడ్ మిస్టర్ ఫర్‌ఫెక్ట్‌తో లోకేష్ కనగరాజ్‌మూవీ

బాలీవుడ్ ఖాన్‌లంతా ఇప్పుడు సౌత్ బాటా పడుతున్నారు. ఇప్పటికే కింగ్ ఖాన్ షారుఖ్ ఖాన్ అట్లీతో కలిసి జవాన్‌తో బ్లాక్ బస్టర్ అందుకోగా.. కండలవీరుడు సల్మాన్ ఖాన్ మురుగదాస్‌తో కలిసి సికిందర్ అనే మూవీ చేస్తున్నాడు. అయితే ఈ లీస్ట్‌లోకి మరో ఖాన్ వచ్చి చేరాడు. బాలీవుడ్ మిస్టర్ ఫర్‌ఫెక్ట్ ఆమీర్ ఖాన్ మళ్లీ సౌత్ దర్శకుడితో చేయబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే ఈ స్టార్ హీరో సౌత్ దర్శకులతో చేసి బ్లాక్ బస్టర్‌లు అందుకున్న విషయం తెలిసిందే. వివాదాస్పద దర్శకుడు రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో వచ్చిన రంగీలా చిత్రంతో బ్లాక్ బస్టర్ అందుకున్న ఆమీర్ ఆ తర్వాత దిగ్గజ దర్శకుడు మురుగదాస్‌తో గజిని సినిమా తీసి సూపర్ హిట్ అందుకున్నాడు. అయితే మరోసారి ఆమీర్ చూపులు సౌత్‌కి చెందిన ఒక స్టార్ దర్శకుడిపై పడినట్లు తెలుస్తుంది. ఇంతకీ ఆ దర్శకుడు ఎవరో కాదు. ఖైదీ, విక్రమ్, మాస్టర్, లియో లాంటి బ్లాక్ బస్టర్‌లు అందుకున్న లోకేష్ కనగరాజ్. అవును.. ఆమీర్ ఖాన్ తన నెక్స్ ప్రాజెక్ట్ లోకేష్ కనగరాజ్‌తో చేయబోతున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా రాబోతున్న ఈ సినిమాను టాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే దీనికి సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇక ఆమీర్ ఖాన్ ప్రస్తుతం తారే జమీన్ పర్ సినిమాకు సీక్వెల్‌గా వస్తున్నా సితారే జమీన్ పర్ అనే సినిమాలో నటిస్తుండగా.. లోకేష్ కనగరాజ్ రజినికాంత్‌తో కలిసి కూలీ అనే సినిమా షూటింగ్‌లో బిజీ ఉన్నాడు.

# అరుదైన ఫొటోను పంచుకున్న మెగాస్టార్ చిరంజీవి





మెగాస్టార్ చిరంజీవి ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం రోజున అరుదైన ఫొటోను పంచుకున్నాడు. అప్పట్లో బ్లాక్ అండ్ వైట్ కెమెరాలో తన తండ్రిని తాను తీసిన ఫొటో అని ఇక చిత్రాన్ని పంచుకున్నాడు చిరు. ఈ ఫొటో తీసినప్పుడు అతడు హీరోలా ఉన్నాడు. నా అగ్ఫా కెమెరా ఇలాంటి అరుదైన మూమెంట్‌ని క్యాప్చర్ చేసింది. కష్టపడకుండా టైం ట్రావెల్ చేసేందుకు ఫొటోస్ మా మిషన్స్ అంటూ చిరంజీవి రాసుకోచ్చాడు. ఇక ఈ ఫొటోలో చిరు ఫాదర్ సైకిల్ పట్టుకుని బ్లాక్ గాగూల్స్‌లో హీరోలాగా కనిపిస్తున్నాడు. సినిమాల విషయానికి వస్తే.. చిరు ప్రస్తుతం విశ్వంభర అనే సినిమాలో నటిస్తున్నాడు. పాన్ ఇండియా స్థాయిలో సోషియో ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు బింబిసార' ఫేమ్ వశిష్ట దర్శకత్వం వహిస్తుండగా.. కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష దాదాపు 18 ఏండ్ల తర్వాత చిరంజీవితో కలిసి ఇందులో నటిస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఇప్పటికే సగానికి పైగా షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం రెండు పాటలు, క్లైమాక్స్ షూట్ మిగిలిఉన్నట్లు తెలిపింది. ఈ సినిమాను 2025 సంక్రాంతి కానుకగా తీసుకురానున్నట్లు మేకర్స్ ప్రకటించారు.

# సూర్య 'కంగువ'కు పోటీగా తలైవర్



ఇండియన్ సూపర్ స్టార్ రజినీకాంత్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'వెట్టయాన్' తెలుగులో వేటగాడు అని వస్తున్న ఈ సినిమాకు జై భీమ్ ఫేమ్ టి.జె.జ్ఞానవేల్ దర్శకత్వం వహిస్తున్నాడు. బాలీవుడ్ అగ్రనటుడు అమితాబ్ బచ్చన్, మలయాళ నటుడు ఫహద్ ఫాజిల్, రానా, మంజు వారియర్, రితికా సింగ్, దుషారా విజయన్ ఇందులో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ రిలీజ్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ మూవీని మొదట 2024 దసరా కానుకగా విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే తేదీని మాత్రం అనౌన్స్ చేయలేదు. ఇప్పుడు తాజాగా తేదీని కూడా ఖరారు చేసినట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ సినిమాను అక్టోబర్ 10న విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. అయితే ఇదే రోజున కోలీవుడ్ నుంచి మరో పెద్ద సినిమా రాబోతుంది. తమిళ స్టార్ నటుడు సూర్య %-% శివ కాంబోలో కంగువ అనే సినిమా వస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాను అక్టోబర్ 10న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. అయితే ఇదే రోజున ఇప్పుడు రజినీకాంత్ వేటగాడు కూడా రాబోతుంది. దీంతో దసరా రోజు బిగ్ ఫైట్ జరుగనున్నట్లు తెలుస్తుంది.

# సూపర్‌స్టార్ అని ఊరకే అన్నరా!?




నయనతారను అందరూ లేడీ సూపర్‌స్టార్ అని ఎందుకంటారో ప్రస్తుతం ఆమె చేస్తున్న సినిమాల లైనప్ చేస్తే అర్థమవుతుంది. ప్రజెంట్ నయన్ చేతిలో 11 సినిమాలున్నాయి. ఇండియాలో ఇన్ని సినిమాలు చేతిలో ఉన్న హీరోయిన్ కేవలం నయన్ మాత్రమే. నయన్ తీసుకుంటున్న పారితోషికం 10కోట్లని కోలీవుడ్ టాక్. అంటే.. ఒక్కో సినిమాకూ పదికోట్ల లెక్కన చూస్తే.. మొత్తంగా పారితోషికాల ద్వారా కొన్ని నెలల వ్యవధిలోనే 110కోట్లు సంపాదించనున్నదన్నమాట. దటీజ్ నయనతార. షారుక్‌ఖాన్ 'జవాన్' సినిమా పుణ్యమా అని బాలీవుడ్‌లో కూడా నయన్ క్రేజ్ అమాంతం పెరిగి పోయింది. అక్కడ్నుంచి కూడా కుప్పలు తెప్పలుగా అవకాశాలొస్తున్నాయి. సాధారణంగా నయన్ సినిమాలను అంత త్వరగా ఒప్పుకునే టైమ్ కాదు. నిర్మాతలకు సవాలక్షా కండీషన్లు పెట్టిగానీ ఒప్పు కోదు. అలాంటి నయనతార.. ఒకేసారి ఇన్ని సినిమాలను ఓకే చేయడం ప్రస్తుతం కోలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. టెస్ట్, డియర్ స్టూడెంట్, తని ఒరువన్ 2, గుడ్ బ్యాడ్ అగ్లీ, మహారాణి.. వీటితోపాటు మమ్ముట్టి హీరోగా ఓ సినిమా, కన్నడంలో రెండు, మలయాళంలో రెండు, తాజాగా తమిళంలో మూడు సినిమాలకు నయన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.


# అప్పుడు కన్నీళ్లు ఆగేవి కాదు..



చిన్న సినిమాలతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన రష్మిక అనతికాలంలోనే టాప్ హీరోయిన్‌గా గుర్తింపు పొందింది. 'పుష్ప'తో నేషనల్ క్రష్‌గా ఎదిగింది. అయితే ఈ స్టేజీకి అంత ఈజీగా రాలేదని చెబుతున్నది ఈ కన్నడ సౌందర్యం. హీరోయిన్ అవకాశం కోసం ఎన్నో ఆడిషన్స్ ఇచ్చాను. సుమారు 25 వరకు ఆడిషన్స్‌కు వెళ్లానేమో! అన్నిటిలోనూ రిజెక్ట్ చేసేవారు. నా నటనపై వాళ్లకు ఎప్పుడూ అనుమానం ఉండేది. దాన్నే నేను తట్టుకోలేక పోయేదాన్ని. సెలెక్ట్ కాలేదని తెలిసిన తర్వాత కన్నీళ్లు ఆగేవి కాదు. ఏడుస్తూ ఇంటికి వెళ్లేదాన్ని. ఓ సినిమా కోసం చాలాసార్లు ఆడిషన్ చేశారు. చివరికి సెలెక్ట్ అయ్యాను. మూడు నెలలపాటు ఆ సినిమాకు సంబంధించిన వర్క్‌షాప్స్ జరిగాయి. ఇంత కష్టపడ్డ తర్వాత ఆ ప్రాజెక్ట్ క్యాన్సిల్ అయింది. ఇలా ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నా. నన్ను నేను మెరుగుపర్చుకుంటూ ఈ స్థాయికి చేరుకున్నా' అని చెప్పుకొచ్చింది రష్మిక. ప్రస్తుతం ఈ బ్యూటీ 'పుష్ప: ది రూల్', విక్కీ కౌశల్ నటిస్తున్న 'చవ్వా', సల్మాన్ ఖాన్ 'సికిందర్', శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'కుబేర' సినిమాల్లో నటిస్తున్నది.

## జింక్‌తో సింక్ అవుదాం







ఒక బిడ్డకు జన్మనిచ్చే శక్తి ఉన్న మహిళ.. నడివయసుకు వచ్చాక శక్తిచాలక అనారోగ్యంతో సావాసం చేస్తుంది. నలభైలో వచ్చే కీళ్ల నొప్పులతో అరవై దాకా బతుకీడుస్తుంది. యాభైలోనే రోగనిరోధక శక్తి ఉడిగిపోయి.. డెబ్బయ్ ఏండ్లు వచ్చేదాకా అవస్థలు పడుతుంది. ఇందుకు ప్రధాన కారణం నడి వయసులో శరీరానికి సరిపడా పోషకాలు అందకపోవడమే! విటమిన్స్, మినరల్స్‌తోపాటు జింక్ కూడా అతివ ఆరోగ్యంలో కీలకపాత్ర పోషిస్తుంది. శరీరంలో కొన్నిరకాల కీలకచర్యలు జరగడంలో ఈ ఖనిజం దోహదం చేస్తుంది.

మహిళలకు ప్రతిరోజూ 9 మిల్లీగ్రాముల జింక్ అవసరం. ఇది రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుంది. గాయాలను నయం చేస్తుంది. జింక్ సమృద్ధిగా ఉండే ఆహార పదార్థాలు ఇవి. మీ డైట్ చార్ట్‌లో వీటికి చోటిచ్చి ఆరోగ్యాన్ని పెంపొందించుకోండి.

మాంసాహారం, పౌల్ట్రీ ఉత్పత్తుల్లో జింక్ సమృద్ధిగా ఉంటుంది. మాంసాహారంతో పోలిస్తే.. శాకాహారంలో జింక్ లభ్యత తక్కువ. అయితే.. బ్రెడ్, చిక్కుళ్లు, కాయధాన్యాలు, పప్పు దినుసులు మొదలైన వాటిలో జింక్ లభిస్తుంది.

గుమ్మడి, పొద్దుతిరుగుడు గింజల్లో జింక్ అధికంగా లభిస్తుంది. ఈ గింజలను తినడం వల్ల మహిళల జీవక్రియకు అవసరమైన జింక్ అందుతుంది. రోగనిరోధక వ్యవస్థ మెరుగుపడుతుంది. హార్మోన్ స్థాయులు కూడా అదుపులో ఉంటాయి. వీటిని స్నాక్స్ రూపంలో, పెరుగు, సలాడ్స్‌లో కలిపి కూడా తినొచ్చు.

గుడ్డులో దాదాపు అన్ని పోషకాలు ఉంటాయి. ప్రొటీన్, విటమిన్లతోపాటు జింక్ కూడా వీటిలో దొరుకుతుంది. ఉడికించిన గుడ్డు గానీ, ఆమ్లెట్ రూపంలో అయినా తినొచ్చు.

డార్క్ చాక్లెట్‌లో జింక్ సమృద్ధిగా ఉంటుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యం, మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. డార్క్ చాక్లెట్ తరచుగా తీసుకుంటే శరీరానికి అవసరమైన జింక్ లభిస్తుంది. 70% కోకో ఉన్న డార్క్ చాక్లెట్‌ను మితంగా తీసుకుంటే మంచిది.

జీడిపప్పు, బాదంపప్పు, వాల్‌నట్స్, పిస్తాలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రొటీన్లు, ఫైబర్‌తోపాటు జింక్ తగిన మోతాదులో ఉంటుంది. ఇది మహిళల్లో రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

పాలు, పెరుగు, జున్ను, వెన్న లాంటి పాల ఉత్పత్తుల్లో జింక్, కాల్షియం లభిస్తాయి. ఇవి ఎముకలను దృఢంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తాయి.



### మీ గుండె ఆరోగ్యంగా ఉండాలంటే చికెన్‌లో
## ఆ పార్టును అస్సలు తినవద్దు..!

ప్రొటీన్‌లు పుష్కలంగా ఉండే ఆహారం చికెన్. నాన్ వెజ్ ప్రియులు అత్యంత ఇష్టంగా దీన్ని తింటారు. డైట్ చేసేవాళ్లు తమ డైట్‌లో చికెన్‌ను భాగం చేసుకుంటారు. అయితే వాళ్లు ఫ్రైడ్ చికెన్ కాకుండా గ్రిల్డ్ చికెన్ తింటారు. అయితే ఈ చికెన్‌లో ఫారమ్ చికెన్ కంటే నాటు కోడి చికెన్ మంచిది. అయితే నాటు కోళ్ల లభ్యత తక్కువగా ఉండటం, ధర అధికంగా ఉండటం లాంటి కారణాల వల్ల ఎక్కువ మంది ఫారమ్ చికెన్‌కే మొగ్గు చూపుతారు. ఈ ఫారమ్ చికెన్‌లో కొన్ని భాగాలు తినకూడదని, అవి ఆరోగ్యానికి మంచిది కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మరి చికెన్‌లో ఆరోగ్యానికి మంచివి కానివేవో ఇప్పుడు తెలుసుకుందాం..

### చర్మం

చికెన్‌లో ఆరోగ్యానికి అత్యంత కీడు చేసేది చర్మం. కోడి చర్మం తినడం ఆరోగ్యానికి అస్సలు మంచిది కాదు. దానిలో కొవ్వు శాతం ఎక్కువగా ఉంటుంది. అది గుండెకు ప్రమాదకరం. అంతేగాక చికెన్ తాజాగా ఉండేందుకు రసాయనాలు కలిపే అవకాశం ఉంది. కాబట్టి చర్మాన్ని తినడంవల్ల ఆ రసాయనాలు కూడా మన బాడీలో చేరుతాయి. ఇది రకరకాల అనారోగ్యాలకు దారితీసే ప్రమాదం ఉంది. అందుకే కార్డియాలజిస్టులు చికెన్ తక్కువగా తినాలని, తిన్నా స్కిన్ అస్సలు తినకూడదని సలహా ఇస్తారు. చికెన్ స్కిన్‌లో అసంతృప్త కొవ్వులు, కేలరీలు ఎక్కువగా ఉంటాయని, అధిక రక్తపోటు ఉన్నవారికి ఇది ప్రమాదకరమని చెబుతుంటారు.

### కోడి చర్మంలో మంచి కొవ్వులూ ఉన్నాయా..?

కోడి చర్మం ఆరోగ్యానికి ప్రమాదకరమే అయినా అత్యంత అరుదుగా తీసుకుంటే మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. కోడి చర్మంలో ఒమేగా 3, ఒమేగా 6 కొవ్వులు ఉంటాయని, ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయని అంటున్నారు. కాబట్టి గుండె జబ్బులు లేనివాళ్లు అరుదుగా నెలకు ఒకటి రెండు సార్లు స్కిన్‌తో కూడిన చికెన్ తింటే ఆరోగ్యానికి మంచిదేనట. కానీ అంతకు మించితే మాత్రం శరీరంలో బ్యాడ్ కొలెస్ట్రాల్ పేరుకుపోయే ప్రమాదం ఉందట.

### చికెన్ ఏ పార్టులో కొవ్వు తక్కువ..?

చికెన్ బ్రెస్ట్ భాగంలో కొవ్వు తక్కువగా, ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి కోడి ఛాతి మాంసం ఆరోగ్యానికి మంచిది. ఇది బరువును నియంత్రించడంలో కూడా తోడ్పడుతుంది. కండరాల పుష్టికి కూడా చికెన్ బ్రెస్ట్ మంచిది. చికెన్ తొడ మాంసం కూడా మంచిదే అయినా బ్రెస్ట్ మాంసం కంటే శ్రేష్ఠం కాదు. ఎందుకంటే బ్రెస్ట్ మాంసం కంటే తొడ మాంసంలో కొవ్వు ఎక్కువగా ఉంటుంది. అదేవిధంగా చికెన్ వింగ్స్‌లో కూడా కొవ్వు ఎక్కువగా ఉంటుంది. కేలరీలు కూడా ఎక్కువ ఉంటాయి. కాబట్టి వీటిని ఫ్రైస్ లాగా కాకుండా గ్రిల్ చేసుకుని తినడం మంచిది.



## ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేస్తే..!

ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేస్తే, కడుపు దగ్గర పేరుకునే మొండి కొవ్వు కరుగుతుందనీ, త్వరగా బరువు తగ్గవచ్చని కొందరు అనుకుంటూ ఉంటారు. కానీ దీన్లో నిజమెంత?

ఖాళీ కడుపుతో చేసే వ్యాయామాన్ని ఫాస్టెస్ట్ కార్డియో అంటారు. ఇలా వ్యాయామం చేయడం వల్ల, శరీరం మనం తీసుకున్న ఆహారం నుంచి కాకుండా తనలో పేరుకుని ఉన్న కొవ్వు, కార్బొహైడ్రేట్ల నుంచి శక్తిని సంగ్రహిస్తుందని అనుకుంటాం. కానీ నిజానికి వ్యాయామానికి ముందు సరిపడా పోషకాలు తీసుకోవడం వల్ల సమర్థంగా వ్యాయామం చేయగలగడంతో పాటు కండర నష్టాన్ని అరికట్టగలుగుతాం. అలాగే వ్యాయామం చేయడానికి సరిపడా శక్తి సమకూరి అలసిపోకుండా ఉంటాం. కాబట్టి వ్యాయమానికి 45 నిమిషాల ముందు ఒక పండు లేదా స్నాక్ తీసుకోవడం తప్పనిసరి. మరీ ముఖ్యంగా 50 ఏళ్లు పైబడిన వాళ్లు తప్పనిసరిగా వ్యాయమానికి ముందు స్నాక్ తినాలి.

### ఎలాంటి ఆహారం?

బ్లాక్ కాఫీ లేదా ప్రి వర్కవుట్ కెఫిన్‌ను ప్రివర్కవుట్ డ్రింక్‌గా తీసుకోవచ్చు. కార్బ్స్ తినాలనుకుంటే యాపిల్ లేదా పాలతో పాటు ఒక అరటిపండు లేదంటే కొన్ని డ్రై ఫ్రూట్స్ తీసుకోవచ్చు. తినడానికి ఇష్టపడని వాళ్లు, గ్లూకోజ్, లేదా ఎలక్ట్రొలైట్స్ కలిగిన నీళ్లను వ్యాయామానికి ముందు, వ్యాయామం చేస్తున్నప్పుడు తాగుతూ ఉండాలి.

## శీతాకాలం సమస్యలకు ఆయుర్వేద చిట్కాలు!

చలికాలంలో ఎన్ని జాగ్రత్తలు పాటించినా కొన్ని చిన్నపాటి సమస్యలు సమసిపోకుండా వేధిస్తూనే ఉంటాయి. వాటిని ఆయుర్వేద చిట్కాలతో అదుపుచేసే వీలుంది. అదెలాగంటే.....

పొడిచర్మం: పెరుగు, మజ్జిగ కలిపి చర్మానికి పూసుకుని ఆరిన తర్వాత కడిగేసుకోవాలి. కలబంద గుజ్జుకు చెంచా కాకరకాయ రసం చేర్చి, కలిపి ముఖానికి పూసుకుని రాత్రంతా అలాగే ఉంచుకోవాలి. పొద్దునే కడిగేసుకోవాలి.

### పొడి జుట్టు:

గుడ్డు పచ్చసొన, ఆలివ్ ఆయిల్ కలిపి వెంట్రుకలకు పట్టించి 20 నిమిషాల తర్వాత తలస్నానం చేసేయాలి. నీళ్లల శీకాకాయ, బ్రహ్మి కలిపి మిక్సీలో వేసి ముద్దగా చేసి, వెంట్రుకలు మాస్క్ వేయాలి. ఆరిన తర్వాత కడిగేసుకోవాలి.

### పాదాల పగుళ్లు:

అరటిపండు గుజ్జును పగుళ్లకు పట్టించి 10 నిమిషాల తర్వాత కడిగేసుకోవాలి. రాత్రి పడుకునేముందు పాదాలకు వంటనూనె పట్టించి, సాక్స్ వేసుకోవాలి.



దగ్గు, జలుబు: నీళ్లలో జింజర్ రూట్ నానబెట్టి తాగాలి. ఆహారంలో అల్లం ఎక్కువగా వాడాలి. గొంతు నొప్పి, దగ్గు, జలుబు తగ్గడం కోసం పాలలో పసుపు కలుపుకుని రాత్రి పడుకునే ముందు తాగాలి.

### కాళ్లవాపు:

గ్లాసు నీళ్లలో ధనియాలు కలిపి నీళ్లు సగం అయ్యేవరకూ మరిగించాలి. ఇలా వాపు తగ్గేవరకూ ఆ నీళ్లను ప్రతిరోజూ తాగుతూ ఉండాలి. కాళ్లను నువ్వుల నూనెతో మర్దన చేస్తూ ఉండాలి.

## ఛాతీలో మంట వేధిస్తుందా? అయితే ఇలా చేయండి!

ఏం తిన్నా ఛాతీలో మంట వేధిస్తుంటే దాన్ని అసిడిటీగానే పరిగణించాలి. అయితే ఈ సమస్యను అధిగమించగలిగే యోగాసనాలు ఉన్నాయి. అవేంటంటే....

### మార్జారియాసనం

వెన్ను, పొత్తికడుపు మీద ప్రభావం చూపించే ఆసనమిది. జీర్ణవ్యవస్థకు రక్తప్రసరణను పెంచి, జీర్ణసంబంధ అవయవాలకు ఈ ఆసనంతో వ్యాయామం దక్కుతుంది. సున్నితమైన మర్దన జరిగి జీర్ణవ్యవస్థ క్రమబద్ధమై, అసిడిటీ నుంచి విముక్తి లభిస్తుంది.

### ఈ ఆసనం ఎలా వేయాలంటే.....

చేతులు, మోకాళ్ల మీద బల్ల ఆకారంలో నేల మీద కూర్చోవాలి.
ఈ భంగిమలో మోకాళ్లు అరడుగు దూరంలో, చేతులు నిటారుగా నేల మీద ఆనించి ఉంచాలి.
ఊపిరి పీల్చుతూ, తలను నెమ్మదిగా పైకి లేపి వెనక్కి వాల్చాలి.
ఇలా చేస్తూ వీపును పైకి లేపి విల్లు ఆకారంలో వంగాలి.
ఈ భంగిమలో కొన్ని క్షణాలు ఉండి, నెమ్మదిగా వెన్ను వంచుతూ, ఊపిరి వదులుతూ పూర్వ స్థితికి రావాలి.

### అధోముఖశవాసనం

ఆ ఆసనంలో శరీర బరువు చేతులు, కాళ్లపై పడుతుంది. ఈ ఆసనంతో పొత్తికడుపులోకి ప్రాణవాయువు వెళ్లి అసిడిటీ అదుపులోకి వస్తుంది. ఈ ఆసనం వేయడం కూడా సులువే! దీన్ని ఎలా వేయాలంటే....
చేతులు, కాళ్ల ఆసరాతో శరీరాన్ని బల్ల ఆకారంలో వంచాలి.
ఊపిరి వదులుతూ నడుమును పైకి లేపి, చేతులు, కాళ్లు నిటారుగా ఉంచాలి.
చేతులు, భుజాలకు, కాళ్లు, తుంటికి సమాంతరంగా ఉండాలి. కాలి బొటనవేళ్లు ముందుకు ఉండాలి.
ఇప్పుడు చేతులు నేల మీద బలంగా తాకిస్తూ, తలను వంచాలి. ఈ భంగిమలో చెవులు చేతులను తాకాలి.
ఈ భంగిమలో కొన్ని క్షణాలు ఉండి, మోకాళ్లను వంచి, శరీరాన్ని పూర్వ స్థితికి తీసుకురావాలి.



### బాలాసనం

ఈ ఆసనం శరీరానికి స్వాంతన కలిగించి, జీర్ణవ్యవస్థకు విశ్రాంతిని అందిస్తుంది. ఫలితంగా అసిడిటీ తగ్గుతుంది. ఈ ఆసనం వేసినప్పుడు జీర్ణసంబంధ అవయవాలకు మర్దన జరిగి, బలపడతాయి. ఈ ఆసనం ఎలా వేయాలంటే....
మెకాళ్ల మీద, రెండు పాదాల బొటనవేళ్లు ఒకదానికొకటి తగిలేలా కాళ్లను వెనక్కి వాల్చి కూర్చోవాలి.
నడుము పైభాగాన్ని ముందుకు వంచి, పడుకోవాలి.
చేతులు రెండూ ముందుకు చాపి, మోకాళ్లకు సమాంతరంగా నేల మీద ఆనించాలి.
భుజాలు రెండూ కిందకు వాల్చాలి.
ఈ భంగిమలో 30 సెకన్లపాటు ఉండి, నెమ్మదిగా పైకి లేవాలి.

## ఈ చిట్కాలు పాటిస్తే ఉపశమనం పొందవచ్చు!



### వేసవి వెతలకు ఆయుర్వేదంలో, హోమియో చికిత్సా విధానాలు కొన్ని చిట్కాలను సూచిస్తున్నాయి. అవేంటంటే...

పిత్త వేడికి సంబంధించినది కాబట్టి శరీర స్వభావం పిత్త అయినా, కాకపోయినా, వేసవిలో కొన్ని లక్షణాలు స్పష్టంగా కనిపిస్తాయి. పూర్వం లేని చిరాకు, విసుగు కనిపిస్తే మీలో పిత్త దోషం పెరుతున్నట్టు అర్థం. ఈ లక్షణాలు మానసికమైనవైతే, అలసట, జుట్టు పొడిబారడం, పొట్టలో పుండ్లు, ఛాతీలో మంట లాంటి శారీరక లక్షణాలూ కనిపిస్తాయి. ఇవన్నీ శరీరంలో వేడి పెరిగింది అనడానికి సూచనలు. దీనికి విరుగుడు శరీరాన్ని చల్లబరిచే ఆహారం తీసుకోవడమే!
ఇందుకోసం....

శీతలపానీయాలు కూడదు: చల్లదనం వేడికి విరుగుడు అనుకుంటాం. కానీ ఆహారం విషయంలో ఈ సూత్రం వర్తించదు. చల్లని శీతలపానీయాల వల్ల జీర్ణాగ్ని హెచ్చుమీరి అజీర్తి కలుగజేస్తుంది. కాబట్టి చల్లని నీరు, శీతలపానీయాలు తీసుకోకూడదు. బదులుగా గది ఉష్ణోగ్రతకు దగ్గరగా ఉన్న తాజా నీరు తాగాలి.

చల్లదనాన్నిచ్చే ఫలాలు, కూరగాయలు: పుచ్చ, ద్రాక్ష, దోస లాంటి పళ్లు శరీరాన్ని చల్లబరుస్తాయి. అలాగే పాలు, వెన్న, నెయ్యి కూడా శరీర వేడిని తగ్గిస్తాయి. దోసకాయ, బ్రొకొలి, కాలీఫ్లవర్ మొదలైన కూరగాయలు కూడా శరీర వేడిని విరుస్తాయి. వీటితోపాటు నీరు ఎక్కువగా ఉండే బీరకాయలు, పొట్లకాయలు కూడా తింటూ ఉండాలి.

ఎండ వేడిమి వల్ల తలనొప్పి, ఒళ్లు నొప్పులు తలెత్తుతాయి. ఈ లక్షణాలు కనిపించిన వెంటనే హోమియో చిట్కాలను అనుసరిస్తే ఎండదెబ్బకు గురవకుండా ఉంటాం!
అవేంటంటే...

బెల్లడోనా: వేడిమి కారణంగా ముఖం నుంచి వేడి ఆవిర్లు వెలువడినా, కనుగుడ్లు తేలిపోతూ, విపరీతమైన తలపోటు ఉన్నా, స్వేదం లేకున్నా ఉక్కపోతగా తోచినా బెల్లడోనా తీసుకోవాలి.

బ్రయోనియా: ఎండలో ఉన్నంతసేపు ఎలాంటి తలనొప్పి లక్షణం కనిపించకపోయినా, సాయంత్రానికి లేదా మరునాటికి మొదలైతే బ్రయోనియా మందు తీసుకోవాలి.

ఫెర్రమ్ ఫాస్: ఈ ఐరన్ సెల్ సాల్ట్, కణతల దగ్గర తలెత్తే నొప్పికి చక్కని విరుగుడు.

పల్సటిల్లా: కత్తితో పొడిచినట్టు తల మొత్తం బాధిస్తున్నప్పుడు పల్సటిల్లా వాడాలి.

క్యాంథారిస్: ఎండకు కమిలిన చర్మం కోసం ఒకటి లేదా రెండు మోతాదుల క్యాంథారిన్ వాడాలి.

అర్టికా యురెన్స్: చమటపొక్కుల వల్ల కలిగే నొప్పి, మంటల నుంచి ఉపశమనం కోసం ఈ మందును ఆ ప్రదేశాల్లో వాడవచ్చు.

## ఈ 5 ఆహారాలు తప్పనిసరిగా తినండి.. కొల్లాజెన్ పెరిగి యవ్వనంగా కనిపిస్తారు..!


అందంగా కనిపించడం కోసం చాలామంది బోలెడు బ్యూటీ ఉత్పత్తులు ఉపయోగిస్తారు. అయితే ఇవన్నీ తాత్కాలిక అందాన్ని ఇస్తాయి. కానీ ఎక్కువకాలం పాటూ అందంగా కనిపించాలంటే ఆహారంతో మ్యాజిక్ చేయాలి. ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం వల్ల అందంగా కనిపించవచ్చు. ముఖ్యంగా చర్మం యవ్వనంగా, ముడతలు లేకుండా కనిపించాలంటే కొల్లాజెన్ ప్రముఖ పాత్ర పోషిస్తుంది. సాధారణంగా 30 సంవత్సరాల తరువాత ప్రతి ఒక్కరి శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తి మందగిస్తుంది. దీని వల్లే 30ఏళ్ల తరువాత చాలామంది తొందరగా వయసు పైనబడినట్టు కనిపిస్తుంటారు. కానీ కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహించే ఆహారాలు తీసుకుంటే వయసు పెరిగినా యవ్వనంగా కనిపించవచ్చు.

### కొల్లాజెన్ ఆహారాలు..

కొల్లాజెన్ సమృద్ధిగా ఉన్న ఆహారం తీసుకుంటే చర్మం మెరుస్తూ యవ్వనంగా ఉంటుంది. దీనికోసం ఆహారంలో చికెన్, చేపలు, బీన్స్, పాలు, పాల ఉత్పత్తులు సమృద్ధిగా తీసుకోవాలి. ఇవి మాత్రమే కాకుండా సిట్రస్ పండ్లు కూడా కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. సిట్రస్ పండ్లు కూడా రెగ్యులర్ గా తీసుకుంటూ ఉండాలి.

బెర్రీ జాతికి చెందిన పండ్లు కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచడంలో ప్రభావవంతంగా ఉంటాయి. బెర్రీలలో విటమిన్-సి, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. బ్లూబెర్రీస్, రాస్బెర్రీస్, బ్లాక్బెర్రీస్, స్ట్రాబెర్రీస్ **మొదలైనవి తినవచ్చు.**

వెల్లుల్లిని చాలామంది రుచి, సువాసన కోసం వాడితే మరికొంతమంది ఆరోగ్య ప్రయోజనాల కోసం వాడతారు. అయితే వెల్లుల్లిని ఆహారంలో తీసుకుంటూ ఉంటే యవ్వనంగా ఉండవచ్చుట. వెల్లుల్లిలో ఉండే సల్ఫర్ శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది.




జీడిపప్పును వివిధ రకాల వంటకాలలో ఉపయోగిస్తూ ఉంటారు. వీటిని స్నాక్స్ గా కూడా తినవచ్చు. జీడిపప్పులో జింక్, కాపర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి కొల్లాజెన్ స్థాయిలు పెంచడంలో సహాయపడతాయి.

ఆకుకూరలలో విటమిన్-సి, కెరోటినాయిడ్స్, యాంటీ ఆక్సిడెంట్లు, ఫోలేట్ పుష్కంలగా ఉంటాయి. కొల్లాజెన్ ను దెబ్బతీసే సూర్యకిరణాల నుండి చర్మాన్ని రక్షించడంలో కూడా ఆకుకూరలో ఉండే పోషకాలు సహాయపడతాయి. కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి.

నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్య నిపుణుల సలహాల మేరకు అందించడం జరుగుతుంది. ఏదైనా సందేహాలు ఉంటే వైద్య నిపుణులను సంప్రదించండి.)

# రుణమాఫీ కాలేదంటే..అరెస్ట్ చేస్తాం



**హైదరాబాద్,నేటిధాత్రి:**
రుణమాఫీ కాలేదన్న రైతులను అరెస్టులు చేస్తారా అని ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజాపాలన అని ప్రచారం చేసుకుంటూ అప్రజాస్వామిక విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించడం సిగ్గుచేటని విమర్శించారు. రుణమాఫీ కాలేదని అదిలాబాద్ జిల్లా తలమడుగులో నిరసన తెలియచేస్తున్న రైతులను అరెస్టులు చేయడం హేయమైన చర్య అన్నారు. పోలీసు యాక్ట్ (30 ఎ౼బి) పేరు చెప్పి, జిల్లాలో నిరసనలు, ఆందోళనలు చేయొద్దని పోలీసులు హుకుం జారీ చేయడం హక్కులను కాలరాయడమేనని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా శాంతియుతంగా నిరసన తెలియ చేస్తున్న రైతులను ముందస్తుగా అదుపులోకి తీసుకుంటున్నారని, అరెస్టులు చేస్తున్నారని వెల్లడించారు. ప్రభుత్వ అప్రజాస్వామిక వైఖరిని బీఆర్‌ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రైతులు రుణమాఫీ కాకపోవడంతో కలెక్టరేట్లు, వ్యవసాయ కార్యాలయం, బ్యాంకుల చుట్టూ తిరిగి విసిగి వేసారి పోతున్నారని
చెప్పారు. ఏం చేయాలో తెలియక చివరకు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నారని తెలిపారు. అన్ని జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తున్నదని వెల్లడించారు. ప్రభుత్వం రైతుల రుణమాఫీ సమస్యకు పరిష్కారం చూపకుండా, పోలీసులను పురమాయించి గొంతెత్తిన వారిని బెదిరించడం, అణగదొక్కే ప్రయత్నం చేయడం దుర్మార్గమని విమర్శించారు. ఒకవైపు రైతుబంధు రాక, మరోవైపు రుణమాఫీ కాక అన్నదాత ఆవేదనలో ఉన్నాడని చెప్పారు. వ్యవసాయ పనులు చేసుకోవాలా లేక రుణమాఫీ కోసం ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు చేయాలా అంటూ కన్నీరు పెట్టుకుంటున్నారని వెల్లడించారు. ఏకకాలంలో ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తామని ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి.. ఆచరణలో మాత్రం అట్టర్ ఎ౼లాప్ అయ్యారని ఎద్దేవాచేశారు. నమ్మి ఓటేసినందుకు రైతన్నను నట్టేట ముంచారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. ఎద్దు ఏడ్చిన ఎవుసం, రైతు ఏడ్చిన రాజ్యం ఏనాడూ బాగుపడ్డట్లు చరిత్రలో లేదన్న విషయాన్ని కాంగ్రెస్ పాలకులు మరిచిపోయినట్లున్నారని చెప్పారు. ఇప్పటికైనా కండ్లుతెరిచి రైతులందరికీ రుణమాఫీ చేయాలని, ఆందోళనలో ఉన్న రైతాంగానికి భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని మరోసారి డిమాండ్ చేశారు. అదిలాబాద్ సహా ఇతర జిల్లాల్లో రైతన్నలపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, లేదంటే అరెస్టు చేసిన రైతన్నలకు అండగా బీఆర్‌ఎస్ పార్టీ కార్యచరణ ప్రకటిస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# రాష్ట్ర వ్యాప్తంగా రాఖీ పండుగ సంబురాలు







**హైదరాబాద్,నేటిధాత్రి:**
రాష్ట్ర వ్యాప్తంగా రాఖీ పండుగ సంబురాలు ఘనంగా కొనసాగాయి. జూబ్లీహిల్స్‌లో నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి సీతక్కతో పాటు పలువురు రాఖీ కట్టారు. రాఖీ పౌర్ణమి పర్వదినం సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి సీతక్క రాఖీ కట్టారు. సీతక్కతో పాటు ఎంపీ కావ్య, ఎమ్మెల్యేలు పర్ణిక రెడ్డి, రాగమయి, కార్పొరేషన్ చైర్మన్లు బండ్రు శోభారాణి, నేరెళ్ల శారద, కాల్వ సుజాత, తదితరులు రేవంత్ రెడ్డికి రాఖీలు కట్టారు. తనకు రాఖీలు కట్టిన మహిళా నేతలకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. సోదరీ సోదరుల మధ్య అనురాగాలకు, ఆప్యాయతలకు ప్రతీక రాఖీ పండుగ అని మంత్రి సీతక్క అన్నారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. రాఖీ పండగ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అమ్మాయిలను గౌరవించుకోవాల్సిన అవసరాన్ని రాఖీ పండుగ చాటి చెబుతుందన్నారు. మహిళా భద్రతకు పాటుపడదామని రాఖీ పండుగ సందర్భంగా అందరూ ప్రతినభూనాలన్నారు. మహిళలను గౌరవించుకోవడం మన సంస్కృతి అని అన్నారు. ప్రతి అడపడుచు, అన్నదమ్ములతో ఎంతో ఉత్సాహాన్ని, ఆనందాన్ని పంచుకునే పండగ రాఖీ పండగ అని అన్నారు. సోదరులు అందరూ బాగుండాలని ప్రతి ఆడబిడ్డ కోరుకుంటుందని తెలిపారు. సమాజంలో వస్తున్న రకరకాల మార్పులు వల్ల మహిళల పట్ల అనేక రకాల హింస జరుగుతుందన్నారు. ప్రతి సోదరుడు తన సోదరికి సమాజంలో ఎలా సెక్యూరిటీ, గౌరవం పొందాలి అనుకుంటారో.. అలాగే ప్రతి ఒక్కరూ తమ అక్క చెల్లమ్మల మాదిరి సమాజంలో ప్రతి ఆడబిడ్డను గౌరవించాలని అన్నారు. ప్రతి మహిళను మన ఇంటి బిడ్డగా చూస్తే అఘాయిత్యాలు, అత్యాచారాలు జరగవన్నారు. ఆడబిడ్డలకు స్వేచ్ఛగా తిరేగే అవకాశం ఇద్దాం.. ఎదగనిద్దాం అంటూ అందరికీ రాఖీ పండగ శుభాకాంక్షలు తెలిపారు. సీఎంకు కూడా రాఖీ కట్టి పండగ శుభాకాంక్షలు తెలిపానని.. చాలా సంతోషంగా ఉందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఇకపోతే తెలంగాణ భవన్‌లో రాఖీ పండుగ సంబురాలు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మహిళా నేతలు రాఖీ కట్టారు. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యే కోవా లక్ష్మి, మాజీ విప్ గొంగిడి సునీత, ఇతర నేతలు కేటీఆర్‌కు రాఖీ కట్టి హారతిపట్టారు. మాజీ మంత్రి సత్యవతి.. అక్షింతలు వేసి కేటీఆర్‌ను ఆశీర్వదించారు. రాఖీ పండుగ సందర్భంగా దేశవ్యాప్తంగా ఘనంగా వేడుకలు జరుపుకుంటున్నారు. సాధారణ ప్రజలతోపాటు సినీ, రాజకీయ, వ్యాపార ప్రముఖులు కూడా రాఖీ వేడుకలు జరుపుకుంటున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. జైల్లో ఉన్న తన సోదరి కల్వకుంట్ల కవిత ను ఉద్దేశించి తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఆవేదనతో కూడిన పోస్ట్ చేశారు. తన సోదరి కవిత ఈ రోజు తనకు రాఖీ కట్టలేకపోవచ్చునని, కానీ ఆమెకు ఏ కష్టమొచ్చినా తాను ఎల్లవేలలా అండగా ఉంటానని కేటీఆర్ పేర్కొన్నారు. 'ఈ రోజు నువ్వు రాఖీ కట్టలేకపోవచ్చు. కానీ నీకు కష్టమొచ్చినా నేను అండగా ఉంటా' అని ఆయన పోస్ట్ చేశారు. ఈ పోస్ట్‌కు లవ్ సింబల్‌ను జతచేశారు. గతంలో సోదరి కవిత తనకు రాఖీ కట్టిన ఫొటోను షేర్ చేశారు. బీఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నివాసంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. పార్టీ మహిళా నేతలు హరీశ్‌రావుకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. రాఖీలు కట్టిన సోదరీమణులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. అన్నా చె౼లలెళ్ల బంధానికి ప్రతీక రాఖీ పండుగ అని చెప్పారు. పండుగను అందరూ ప్రేమ, అభిమానాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. మహిళల శ్రేయస్సు, భద్రత కోసం కృషి చేస్తా నన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# రాజ్యసభ అభ్యర్థిగా సింఘ్వీ నామినేషన్



**హైదరాబాద్,నేటిధాత్రి:**
కాంగ్రెస్ తరఫున రాజ్యసభ అభ్యర్థిగా అభిషేక్ మను సింఘ్వీ నామినేషన్ దాఖలు చేశారు. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు,
ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ పాల్గొన్నారు. రాజ్యసభలో తొమ్మిది రాష్ట్రాలకు చెందిన 12 స్థానాలకు సెప్టెంబరు 3న ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాజ్యసభ సభ్యులు పీయూష్ గోయల్, సర్బానంద సోనోవాల్, జ్యోతిరాదిత్య సింధియా, కామఖ్య ప్రసాద్, వివేక్ ఠాకుర్, రాజేభోస్లే, బిప్లబ్ కుమార్ దేబ్(భాజపా), మీసా భారతి(ఆర్జేడీ), దీపేంద్రసింగ్ హుడా, కె.సి.వేణుగోపాల్(కాంగ్రెస్) లోక్‌సభకు ఎన్నికయ్యారు. వారంతా రాజ్యసభ సభ్యత్వాలకు రాజీనామా చేశారు. ఒడిశాలో బీజేడీ ఎంపీ మమతా మోహంత తన పదవికి, పార్టీకి రాజీనామా చేశారు. తెలంగాణ నుంచి భారాస రాజ్యసభ సభ్యుడిగా ఉన్న కె.కేశవరావు సైతం కాంగ్రెస్‌లో చేరి పదవికి రాజీనామా చేశారు. దాంతో ఈ 12 ఖాళీలకు ఉప ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఈ నెల 21వ తేదీ వరకు నామినేషన్ల దాఖలుకు గడువు ఉంది. ఈ మేరకు తెలంగాణ నుంచి తమ అభ్యర్థిగా అభిషేక్ సింఘ్వీని కాంగ్రెస్ అధిష్ఠానం ఖరారు చేసింది. సుదీర్ఘకాలంగా ఆయన పార్టీకి సేవలందిస్తున్నారు. 2001 నుంచి కాంగ్రెస్ జాతీయ అధికార ప్రతినిధిగా పనిచేస్తున్నారు. రెండు దఫాలు(2006, 2018)గా రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారు. ఈ ఏడాది మార్చిలో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో హిమాచల్‌ప్రదేశ్ నుంచి పోటీచేసి భాజపా చేతిలో ఓడిపోయారు. తెలంగాణ నుంచి రాజ్యసభ సభ్యత్వం కోసం స్థానిక నాయకులు కొందరు ప్రయత్నించినా... జాతీయ రాజకీయాల్లో సింఘ్వీ సేవలు కాంగ్రెస్‌కు కీలకమైనందున ఆయన్నే అభ్యర్థిగా ఖరారు చేసినట్లు పార్టీ నేతలు వివరించారు. తెలంగాణలో కే కేశవరావు తమ పదవులకు, పార్టీలకు రాజీనామాలు చేశారు. దాంతో దేశవ్యాప్తంగా మొత్తం 12 రాజ్యసభ స్థానాలకు ఖాళీలు ఏర్పడ్డాయి. ఈ ఖాళీ స్థానాలకు సెప్టెంబర్ 3న ఎన్నికలు జరగనున్నాయి. అభ్యర్థులు నామినేషన్‌లు దాఖలు చేసేందుకు ఈ నెల 21 వరకు గడువు ఇచ్చారు. ఈ క్రమంలో తెలంగాణ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా అభిషేక్ మనుసింఘ్విని రంగంలోకి దించారు. దాంతో ఇవాళ ఆయన నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలుకు ముందు ఆయన అసెంబ్లీకి వెళ్లారు. అక్కడ తెలంగాణ మంత్రులు శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వర్ రావు, పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సింఘ్వికి స్వాగతం పలికారు. ఆయన మెడలో పూలమాల వేసి, కాంగ్రెస్ కండువా కప్పి సత్కరించారు.

# విదేశాలకు వెళ్ళే విద్యార్థులకు అండదండలు ఏవీ !

**నేటిధాత్రి డెస్క్:**
దేశంలో నిరుద్యోగం తాండవిస్తోంది. ఎంతచదువు చదివినా అందుకు తగ్గ ఉద్యోగాలు రావడం లేదు. ఉపాధి అవకాశాలు కూడా దక్కడం లేదు. బతకడమెలా అన్నది ఇప్పుడు వేధిస్తున్న సమస్య. దీంతో యువతలో అనేకులు అమెరికా తదితర యూరప్ దేశాలు తరలి వెళుతున్నారు. విదేశాల్లో అవకాశాలు లేవన్న ప్రచారం జరుగుతున్నా.. పట్టించుకోకుండా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఆకలి వారిని పరుగులు పెట్టిస్తోంది. బాధ్యతులు నిలువనీయడం లేదు. దీంతో అప్పులు చేసి విదేశాల్లో ఉన్నత చదువులు చదివి అక్కడే ఉద్యోగాలు సంపాదించాలన్న పట్టుదలతో దేశం వీడుతున్నారు. వీరికిచ్చే రుణాలు కూడా భారం అవుతు న్నాయి. ఈ క్రమంలో అమెరికా చదువులు..డాలర్ కలలు కల్లలవుతున్నాయి. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, ఉపాధి అవకాశాలు దక్కకపోవడంతో చాలామంది అమెరికా తదితర దేశాలవైపు చూస్తున్నారు. ఉన్నత చదువులు చదువుకుని..అక్కడే ఏదో ఉద్యోగం చేసుకుని స్థిరపడాలన్న కాంక్ష ఏటేటా పెరుగుతోంది. దీనికితోడు దేశంలో దారుణంగా పరిస్థితులు ఉంటున్నాయి. ఏటా దాదాపు రెండున్నర లక్షలమంది ఉన్నత చదువులకు అమెరికాకు వెళుతున్నట్లు తెలుస్తోంది. విదేశాలకు వెళ్లి చదువుకునే వారికి ప్రభుత్వ పరంగా ఎలాంటి సాయం అందడం లేదు, బ్యాంకులు సులువుగా రుణాలు ఇవ్వడం లేదు. నిజానికి ఇది కూడా ఓ ప్రహసనంగా మారింది. ఫీజులకు అసవరమైన మొత్తాన్ని, ఇతరత్రా ఖర్చులను బ్యాంకులు నేరుగా ఇచ్చివుంటే విద్యార్థులకు బాధలు తప్పేవి. ప్రభుత్వ విధానాలు, బ్యాంకుల సక్రమంగా పనిచేసివుంటే.. బ్యాంకు రుణాల కోసం, చదువుల ఖర్చులు కోసం అడ్డదారులు తొక్కాల్సిన అవసరం వచ్చేది కాదు. ఈ విషయంలో కేంద్రం తీరు దారుణంగా ఉంది. విదేశాల్లో చదివేందుకు వెళ్లే విద్యార్థులకు ఉదారంగా రుణాలు ఇచ్చే పథకాలు రావాల్సి ఉంది. అలాగే ప్రభుత్వ పరంగానే కన్సల్టెన్సీ సాయం అందాలి. వారికి అమెరికా నిబంధనల మేరకు అసవరసమైన ఆర్థిక సాయం, టెక్నికల్ సాయం అందాలి. సులువుగా అమెరికా వెళ్లి చదువుకుని వచ్చేలా చూడాలి. కానీ అలాంటి ప్రయత్నాలు జరగడం లేదు. ఇకపోతే నానా తంటాలు పడి వీసా సంపాదించి ..అమెరికా లాంటి దేశాలకు వెళ్లే క్రమంలో అమెరికా వీసా నిబంధనలు, ఇమ్మిగ్రేషన్ విధానాలు తెలుసుకోక పోవడం వల్ల చాలామంది మోసపోతు న్నారు. దీనికితోడు పుట్టగొడుగుల్లా పుట్టుకు వచ్చిన కన్సల్టెంట్లు కూడా వీరి ఆత్రుతను సొమ్ముచేసుకుని సరైన గైడెన్స్ ఇవ్వడం లేదు. విదేశీ చదువుల కోసం ఎన్నో కలలు.. వాటిని సాకారం చేసుకొనేందుకు ఎన్నో రోజుల కష్టం.. వీసా వచ్చిందని విదేశాల్లో వాలిపోయినా, అక్కడి ఇమిగ్రేషన్ అధికారులు అడిగే ప్రశ్నలకు సరైన జవాబులు చెప్పలేక ఎయిర్‌పోర్టు నుంచే స్వదేశానికి తిరిగుటపా కట్టాల్సి రావడం ఎంతగా కుంగదీస్తుందో అర్థం చేసుకోవాలి. ఇలాంటి ఘటనలు విద్యార్థుల ఆశలపై నీళ్లు చల్లాయి. విదేశాల్లో చదువులు,ఉద్యోగాలకోసం ఎన్నో కలలు కని, వాటిని సాకారం చేసుకొనేందుకు ఎంతో కష్టపడి తీరా అవకాశం లభించాక కొందరు చేజేతులా వాటిని కోల్పోతున్నారు. గతవారం అమెరికాలో ఉన్నత చదువుల కోసం వెళ్లిన భారతీయ విద్యార్థులు చిన్నచిన్న పొరపాట్ల కారణంగా, అవగాహన లేమితో స్వదేశం రావాల్సిన దుస్థితి ఏర్పడింది. సాధారణంగా అమెరికాలో ప్రవేశించాక అక్కడి ఇమ్మిగ్రేషన్ అధికారులు విద్యార్థులను పేరు, తలిదండ్రుల పేర్లు, పుట్టిన తేదీ, ఏ వర్సిటీలో ఏ కోర్సు చదవబోతున్నారు, ఎక్కడ ఉంటారు వంటివిషయాల్లో ఆరా తీస్తారు. ఆర్థిక స్థితిగతులు, ఆదాయ వనరులు, బ్యాంక్ స్టేట్‌మెంట్స్ వంటి వాటిపైనా ప్రశ్నలేసి ఆరా కూపీ లాగుతారు. అవసరమైతే అకౌంట్లు తీసి చూస్తారు. వాటికి ఓపికగా సమాధానాలు చెప్పాలి. ఈ నేపథ్యంలో అమెరికా వెళ్లే విద్యార్థులు అప్రమత్తంగా వ్యవహరించాలని నిపుణులు సూచిస్తున్నారు. అమెరికా కోసం ఎంతోకొంత రుణం తీసుకుని ఆ తరవాత బ్యాంకుల్లో బ్రోకర్ల ద్వారా డబ్బులు జమచేయడం...వీసా రాగానే బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేయడం వంటివి జరుగుతున్నాయి. అమెరికా వెళ్లేముందు ఫైనాన్షియల్ ప్రూఫ్స్, ఆథరైజేషన్ లెటర్లు, లోన్ డాక్యుమెంట్లు వంటివన్నీ సక్రమంగా ఉన్నాయా లేదా అని చూసుకోవాలి. తన వద్దలేవని చెప్పడంతో వెనక్కి పంపించారు. బ్యాంక్ నిల్వను చూపించని వారికి ఇదే పరిస్థితి తలెత్తింది. ఉన్నత విద్య కోసం అమెరికాకు క్యూ కడుతున్న ఇండియన్ స్టూడెంట్స్‌కు విద్యార్థులకు అక్కడి ఇమిగ్రేషన్ అధికారులు ఇలా కూపీ లాగా షాక్ ఇస్తున్నారు. అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పలేకపోవడం, సోషల్ మీడియా పోస్టులు, బ్యాంకు ఖాతా లావాదేవీలు కూడా ఇమ్మిగ్రేషన్ అధికారులు చెక్ చేస్తారని గుర్తించాలి. ఇకపోతే అమెరికాలో ఉన్నత చదువుల కోసం వెళ్లిన భారతీయ విద్యార్థులు చిన్నచిన్న పొరపాట్ల కారణంగా, అవగాహన లేమితో ఉంటే వెనక్కి పంపుతారని గుర్తించాలి. వివిధ యూనివర్సిటీల్లో అడ్మిషన్లు లభించి వాటిలో చేరేందుకు వెళ్లినప్పటికీ ఇమ్మిగ్రేషన్ చెక్ చాలా ముఖ్యమని గుర్తించాలి. ఇమిగ్రేషన్ అధికారులు అడిగిన ప్రశ్నలకు కొందరు ఆంగ్లంలో సరిగా సమాధానాలు చెప్పగలగాలి. వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు సూటిగా చెప్పాలి. ఆగస్టు, సెప్టెంబరు నుంచి మొదలయ్యే ఫాల్ సీజన్‌కు వెళ్లే విద్యార్థులు అన్ని సక్రమంగా ప్రిపేర్ అయి ఉండాలి. వీసా మంజూరు కోసం ఎలాంటి తప్పుడు ధృవపత్రాలను సమర్పించకూడదు. అమెరికాలో చట్టవిరుద్ధంగా ఉద్యోగం చేయకూడదు. అలాంటి విషయాలు కూడా ఎవరితోనూ చర్చించకూడదని సూచిస్తున్నారు. చదువుకునే వర్సిటీ, కోర్సు గురించి పూర్తి వివరాలు తెలుసుకుని సమాధానం చెప్పగలగాలి. అలాగే విద్యార్థులకు సరైన అవగాహన కల్పించి, తక్కువ వడ్డీకి రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలి. విద్యార్థులకు అన్ని రకాల సహాయసహకారాలు ప్రభుత్వం నుంచి అందేలా చూడాలి.

# రుణమాఫీపై చర్చకు వస్తారా..రండి

## హరీష్ రావుకు కోదండరెడ్డి సవాల్



**హైదరాబాద్,నేటిధాత్రి:**
రైతు రుణమాఫీ గురించి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఎక్కడికి వస్తారో రండి.. చర్చ పెడదామని జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోదండ రెడ్డి అన్నారు. పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం రైతులకు చేసింది ఏంటని ప్రశ్నించారు. ఎనిమిది నెలల్లో రేవంత్ ప్రభుత్వం రైతులకు చేసింది ఏంటో డేటా తీసుకువస్తామని సవాల్ విసిరారు. 2018-24 వరకు వ్యవసాయేతర భూములకు రైతుబంధు రూ. 25,676 కోట్లు ఇచ్చారని.. అందులో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులకు ఎక్కువ మొత్తంలో డబ్బులు మళ్లాయని కోదండ రెడ్డి ఆరోపణలు చేశారు. సోమవారం నాడు గాంధీభవన్‌లో కోదండరెడ్డి మీడియాతో మాట్లాడుతూ... ఔటర్ రింగ్ రోడ్డుకు భూమి కోల్పోతే.. నష్టపరిహారం అప్పుడు వచ్చిందని అన్నారు. మొన్నటి వరకు కూడా రైతు బంధు వచ్చిందని చెప్పా రు. బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరి నాలుగు గోడల మధ్య కుర్చీని నిర్ణయాలను రేవంత్ ప్రభుత్వం తీసుకోదని స్పష్టం చేశారు. రైతులకు రూ. 2లక్షల కన్న ఎక్కువ రుణం ఉంటే.. పైన ఉన్న మొత్తం చెల్లిస్తే.. రూ. 2 లక్షల వరకు ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తుందని కోదండ రెడ్డి స్పష్టం చేశారు. రైతాంగాన్ని అనవసరంగా కన్ఫ్యూజన్ చేయొద్దని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణితో ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు కోలుకొని విధంగా కేసీఆర్ పాలనలో రైతులు అప్పుల పాలు అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. హరీష్‌రావు దగ్గర వాస్తవంగా రుణమాఫీ కానీ రైతుల జాబితా ఉంటే ప్రభుత్వానికి పంపించాలని సవాల్ విసిరారు. హరీష్ గాలి మాటలు మాట్లాడవద్దని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణితో చేసిన తప్పులు ఖీక్షఖీ చట్టం అమలుతో బయటపడతాయని కోదండరెడ్డి పేర్కొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో ఉపరితల ఆవర్తన ద్రోణి

**విజయవాడ/హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలుగు రాష్ట్రాల్లో ఉపరితల ఆవర్తనం ద్రోణి ప్రభావంతో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. ఉత్తర కర్ణాటకను ఆనుకుని ఉన్న తెలంగాణలో ఆవర్తనం విస్తరించి ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీని
ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. దీంతో ఐఎండీ రైన్ అలర్ట్ జారీ చేసింది. భారీ వర్షాలకు తోడుగా గంటకు 30 నుంచి 40 కి.మీ. వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందన్నారు. ఉరుములు, మెరుపులతోపాటు పిడుగులు పడే అవకాశం ఉందని, ప్రజలు జాగ్రతగా ఉండాలని ఐఎండీ సూచించింది. పొలం పనులకు వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని చెట్లకింద. బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదని ఐఎండీ పేర్కొంది. తెలంగాణలో వర్షాలు దంచికొడు తున్నాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాబోయే 3 రోజుల పాటు తెలంగాణలో వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. ఈ క్రమంలో పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఆదివారం 25 జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని వెల్లడించింది. ఆదిలాబాద్, మంచిర్యాల, సిరిసిల్ల, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. సిద్దిపేట, యాదాద్రి, రంగారెడ్డి, హైదరాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని ఐఎండీ వెల్లడించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఉపరితల ఆవర్తనం ద్రోణి ప్రభావంతో ఏపీలోనూ మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. రాయలసీమలోని కర్నూలు, అనంతపురం, సత్యసాయి, కడప, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లోనూ వర్షాలు కురుస్తాయన్నారు. కాకినాడ, తూర్పుగోదావరి, ఏలూరు, ప్రకాశం, నంద్యాల జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. కోనసీమ, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, పల్నాడు జిల్లాల్లోనూ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. తెలంగాణలో రాగల మూడు రోజుల వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కొన్ని చోట్ల కురిసే అవకాశం ఉంది. ఆదివారం రోజు ఉత్తర అంతర్గత కర్ణాటక మరియు పరిసర తెలంగాణ ప్రాంతం వద్ద కొనసాగిన ఆవర్తనం ఈరోజు రాయలసీమ మరియు దాని పరిసర ప్రాంతాలలో సగటు సముద్ర మట్టానికి 0.9 కి. మీ ఎత్తు వరకు విస్తరించి కొనసాగుతోంది. నిన్నటి ద్రోణి, ఈరోజు రాయలసీమ మరియు దాని పరిసర ప్రాంతాలలో కొనసాగుతున్న ఆవర్తనం నుంచి తమిళనాడు మీదుగా కోమరిన్ ప్రాంతం వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి. మీ ఎత్తులో కొనసాగుతున్నది. ఈ కారణంగా తెలంగాణలో వర్షాలు కురుస్తున్నాయి. ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రాగల మూడు రోజుల్లో తెలంగాణలో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కి. మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా దంచి కొట్టిన వర్షం కారణంగా వాహనదారులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నారు. మాన్?సూన్ టీమ్స్ రోడ్లపై వాటర్ లాగింగ్ ఏరియా క్లియర్ చేస్తుంటే.. పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేసే పనిలో తలమునకలై ఉన్నారు. హైదరాబాద్ నగరంలో పలుచోట్ల ఉన్నట్టుండి భారీ వర్షం కురిసింది. ఉరుములు లేవు. మెరుపులు లేవు. కాసేపట్లో మబ్బులు కమ్మాయి. కుండపోత కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, ఖైరతాబాద్, నాంపల్లి, కోఠితో పాటు నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కారణంగా భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. వాహనదారుల ఇక్కట్లు మాటలతో వర్ణించలేం. మాసబ్‌ట్యాంక్, ప్యారడైజ్, షేక్ పేట్ నాలా , రసూల్‌పుర, బేగంపేట, ఎన్టీఆర్ భవన్, జూబ్లీచెక్‌పోస్ట్‌లో ట్రాఫిక్ జామ్ కారణంగా వాహనదారులు చాలా ఇబ్బంది పడ్డారు. జీహెచ్ఎంసి, ట్రాఫిక్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ నగర ప్రజలను హెచ్చరించారు. సోమవారం మధ్యాహ్నం నుంచి ఎడతెరిపి లేకుండా కుండ పోతగా వర్షం కురుస్తోంది. దీంతో పలు ప్రాంతాలు జలమయమైనాయి. ఈ వర్షం కారణంగా.. ఆ యా ప్రాంతాల్లో ట్రాఫిక్ భారీగా స్తంభించింది. ఒక్కసారిగా వర్షం ప్రారంభం కావడంతో.. వాహనాదారులు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మరోవైపు హైదరాబాద్ నగరంలో పలు ప్రాంతాల్లో సోమవారం భారీ వర్షం కురుస్తుందని వాతావరణ కేంద్రం ఇప్పటికే వెల్లడించింది. దీంతో ఎల్లో అలర్ట్‌ను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇంకోవైపు.. రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్‌లోని వాతావరణ కేంద్రం వెల్లడించింది. పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలుల కూడిన వానలు పడతాయని వెల్లడించింది. ఆగస్ట్ 20వ తేద వరకు తెలంగాణలోని అత్యధిక జిల్లాల్లో భారీ వర్షాలు పడతాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ నేపథ్యంలో ఎల్లో అలర్ట్ జారీ చేసిన విషయం విదితమే.

# మానవతా దృక్పథాన్ని చాటుకున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సతీమణి



**హైదరాబాద్,నేటిధాత్రి:**
దేశ వ్యాప్తంగా రాఖీ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. సోదరీమణులంతా తమ సోదరులకు రాఖీ కడుతూ వేడుకను ఆనందగా జరుపుకుంటున్నారు. ప్రధాని మోదీ సహా రాజకీయ నేతలు రాఖీ పౌర్ణమి వేడుకల్లో పాలుపంచుకున్నారు. విద్యార్థుల సమక్షంలో ప్రధాని రాఖీ వేడుకలు జరుపుకున్నారు. ఇదిలా ఉండగా... రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి సతీమణి కావ్య రెడ్డి తిరుమలగిరిలోని మిలిటరీ హాస్పిటల్‌లో రక్షాబంధన్ వేడుకలు జరుపుకున్నారు.
దేశ రక్షణ కోసం పాటుపడే సైనికులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల నడుమ రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సైనికులకు, రోగులకు కావ్యారెడ్డి రాఖీలు కట్టి స్వీటు తినిపించి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశానికి రక్షగా సైనికులు మనకు తోడుగా నిలిచారని, రోగులకు రక్షణగా ఆసుపత్రి వైద్యులు నిలిచారని అందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి సతీమణి కావ్య రెడ్డి రక్షాబంధన్ సందర్భంగా మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999